Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 161 | హైదరాబాద్ | సోమవారం 04 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# నేడే 4 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు



## పటిష్ఠ ఏర్పాట్లు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

- బెంగాల్‌లో ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ
- అక్కడ బీజేపీ గెలిస్తే సరికొత్త చరిత్రే
- తమిళనాడులో రిసార్టు రాజకీయాలు మొదలు
- గెలిచే అభ్యర్థులను కాపాడుకొనే పనిలో విజయ్
- మళ్లీ ఎల్డీఎఫ్ గెలిస్తే కేరళలో సరికొత్త రికార్డు
- అస్సాంలో తేలనున్న 722 మంది అభ్యర్థుల భవిత

కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలవడనున్నాయి. అంతకుముందే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తన పేరు వెనుక సీఎం అనే పదాన్ని తొలగించుకున్నారు.. తమిళనాడులో ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందే రిసార్టు రాజకీయాలు మొదలయ్యాయి. ఈసారి రాష్ట్రంలో హంగ్ వస్తుందని.. తానే కింగ్ మేకర్ అవుతానన్న ధీమాతో ఉన్న టీవీకే అధ్యక్షుడు దళపతి విజయ్, తన ఎమ్మెల్యేలందరిని రిసార్టుకు తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. టీఎంసీ, బీజేపీ మధ్య నువ్వా -నేనా అన్నట్లుగా పోటీ ఉన్న బెంగాల్‌లో ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సీఎం మమతాబెనర్జీ సిద్ధమయ్యారు. ఆదివారమే తన పార్టీ కౌంటింగ్ ఏజెంట్లకు ఆ మేరకు దిశా నిర్దేశం చేశారు.



**న్యూఢిల్లీ, మే 03 (ప్రజాతీర్పు)**

బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీలకు గత నెలలో జరిగిన ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. ఆయా రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు కోసం కేంద్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బాలెట్లతో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఎగ్జిట్‌పోల్ సర్వేలు భిన్న ఫలితాలను అంచనా వేయటంతో పోటీచేసిన రాజకీయ పార్టీల్లో ఫలితాలపై నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఈసీ చర్యలు తీసుకుంది. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా అడ్డుకోవడానికి తొలిసారి క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డులను ప్రవేశపెట్టింది. తాజా ఎన్నికల్లో అందరి

- మిగతా 2వ పేజీలో

# దురుసుగా ప్రవర్తిస్తే మళ్లీ దాడులు చేస్తాం

## ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- కొత్త ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నాం
- ఇది అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని అనుకోవడం లేదు
- 47 ఏళ్ల అకృత్యాలకు ఇరాన్ ఇంకా మూల్యం చెల్లించలేదని వ్యాఖ్య



పశ్చిమాసియాలో తాత్కాలికంగా నిలిచిపోయిన యుద్ధాన్ని పూర్తిగా ముగించేందుకు ఇరాన్ నుంచి వచ్చిన తాజా ప్రతిపాదనను సమీక్షిస్తున్నానని అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు.

-2లో



# హోర్ముజ్‌ను దాటిన ఎల్పీజీ నౌక


-2లో

## 46,313 మెట్రిక్ టన్నుల గ్యాస్‌తో భారత్ దిశగా పయనం

ఈ నెల 13వ తేదీకల్లా విశాఖపట్నానికి చేరే అవకాశం

# ప్రపంచ ఆరోగ్యానికి అమీబా ముప్పు..!

## ప్రాణాంతక ఇన్ఫెక్షన్లకు కారణం కావొచ్చు.. హెచ్చరిస్తున్న శాస్త్రవేత్తలు



అమీబా అనేది ఏకకణ జీవి. ఇవి నీటిలో ఉండే బ్యాక్టీరి యాను ఆహారంగా తీసుకుని.. నీటి వనరులు శుభ్రంగా ఉండేందుకు దోహదపడతాయి. పర్యావరణ సమతుల్యతకు తోడ్పడతాయి. అయితే వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా స్వేచ్ఛగా జీవించే అమీబాలు ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# 'ఫీజు రీయింబర్స్‌మెంట్' రద్దుకు కుట్ర

## జీవో నం.7తో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నిద్ర కరవైంది

## సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లేఖ

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నంబరు 7ను తీసుకొచ్చిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ జీవో తీసుకొచ్చిన క్షణం నుంచి విద్యార్థులకే కాదు.. లక్షల మంది నిరుపేద తల్లిదండ్రులకు కంటి మీద కునుకు కరవైందన్నారు.

**హైదరాబాద్, మే 03 (ప్రజాతీర్పు)**

ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం కేటీఆర్ లేఖ రాశారు. "రాష్ట్రంలో 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు అండగా నిలిచే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేసే కుట్ర సరికాదు. ఇప్పటికే గురుకుల వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చడంతో 142 మందికిపైగా పిల్లలు తనువు చాలించారు. కనీసం విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తర్వాత కేసీఆర్ కొనసాగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పథకం అమలుకు నోచుకోవడం లేదు. జీవో నంబరు 7ను వెనక్కి తీసుకుని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి. గత 30 నెలల్లో మూడు పైసలు కూడా విడుదల చేయని మీ ప్రభుత్వం ఇప్పుడు విద్యార్థుల ఖాతాలో నేరుగా ఫీజులు జమ చేస్తామంటే ఎవరు నమ్ముతారు. విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల భారాన్ని మోపి వారిని అప్పుల పాలు చేస్తామనే ప్రభుత్వ కుట్రలను భారాస ఉపేక్షించదు. అలాగే రూ.10 వేల కోట్ల బకాయిలను ఎప్పుడు విడుదల చేస్తారనే



విషయాన్ని ప్రభుత్వం ఇప్పటికీ ప్రకటించకపోవడం సరికాదు. విద్యార్థులు గర్జిస్తే మీరు, మీ మంత్రులు రోడ్లపై తిరగలేరు." అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

# మోకాళ్లపై కూర్చోబెట్టి.. తుపాకులు గురిపెట్టి

## సిబ్బందిని తుపాకులతో బెదిరిస్తున్న ముఠా సభ్యులు

- జ్యువెలరీస్‌లో దోపిడీ..సిబ్బందిపై కాల్పులు
- రూ.2 కోట్లకు పైగా విలువైన కేజీన్నర బంగారం చోరీ
- కాల్పుల్లో నలుగురికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం.. కరీంనగర్ పట్టణంలో కలకలం..
- బండి సంజయ్ ఆఫీసుకు సమీపంలోనే ఘటన
- దోపిడీ దొంగలు మహారాష్ట్రకు చెందిన నేరస్తులుగా గుర్తింపు!

-2లో



-2లో

# వాతావరణమెలా ఉన్నా స్పష్టంగా చిత్రాలు

విజయవంతమైన 'దృష్టి' ఉపగ్రహ ప్రయోగం


# ఉడికిన ఉత్తర తెలంగాణ

## 9 జిల్లాల్లోని 32 మండలాల్లో వడగాలులు

**హైదరాబాద్, మే 03 (ప్రజాతీర్పు)**

భానుడి ధాటికి రాష్ట్రం భగభగా మండుతోంది. ఉత్తర తెలంగాణ కొద్ది రోజులుగా ఉడికిపోతోంది. ఆదివారం తొమ్మిది జిల్లాల్లోని 32 మండలాలు ఠారెత్తిపోయాయి. ప్రధానంగా ఆదిలాబాద్ జిల్లా సాత్నాల, భోరజ్, బేల, ఆదిలాబాద్ అర్బన్, జైనద్, నిజామాబాద్ జిల్లా మెండోరా, మోస్రా, ముక్పల్, ఆలూర్, పోతంగల్ మండలాలు కొద్ది రోజులుగా కుతకుత ఉడికిపోతున్నాయి. వీటితోపాటు సిద్దిపేట జిల్లాలో 5 మండలాలు, జగిత్యాల 4, నాగర్‌కర్నూల్ 3, పెద్దపల్లి 3, రంగారెడ్డి 3, కుమురంభీం

- మిగతా 2వ పేజీలో



# నేడే 4 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)



దృష్టి పశ్చిమ బెంగాల్‌పైనే నిలిచింది. ఇక్కడ 294 అసెంబ్లీ స్థానాలుండగా, నేడు 293 స్థానాల ఫలితాలను ప్రకటించనున్నారు. ఫాల్టా నియోజకవర్గంలో పోలింగ్‌ను ఈసీ రద్దుచేసింది. ఇక్కడ ఈ నెల 21న పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలో గత మూడు ఎన్నికల్లో తిరుగులేని విజ యం సాధించిన టీఎంసీ నాలుగోసారి విజయంపై ధీమాగా ఉంది. మరోవైపు బెంగాల్‌లో పాగా వేయాలని శక్తియుక్తులన్నీ ధారపోసిన బీజేపీ కూడా తనదే విజయం అని చెప్పుకుంటోంది. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎక్కువశాతం మాత్రం బీజేపీకే అనుకూలంగా వచ్చాయి. అయితే, తాము 200 పైచిలుకు స్థానాల్లో గెలవబోతున్నామని సీఎం మమత ప్రకటించారు. ఆమె పోటీ చేసిన భవానీపూర్ నియోజకవర్గం ఫలితంపైఇప్పుడు అందరి దృష్టి ఉంది. ఇక్కడ ఆమెకు ప్రత్యర్థిగా బీజేపీ సీనియర్ నేత సువేందు అధికారి నిలబడ్డారు. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్‌లో ఆయన మమతను ఓడించారు. ఈసారి కూడా అదే ఫలితం వస్తుందా? మమత పైచేయి సాధిస్తుందా? అనేది మరికొన్ని గంటల్లో తేలనుంది. బెంగాల్‌లో గత నెల 23, 29 తేదీల్లో రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. దేశ చరిత్రలోనే అత్యధికంగా 92.47శాతం ఓటింగ్ నమోదైంది. రాష్ట్రంలో ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటంతో ఓట్ల లెక్కింపు కోసం దాదాపు 2.5 లక్షల మంది కేంద్ర బలగాలను నియమించారు. ఎప్పుడూ ద్విముఖ పోరు జరిగే తమిళనాడులో ఈసారి త్రిముఖ పోరు సాగింది. దశాబ్దా లుగా రాష్ట్ర రాజకీయాలను డీఎంకే లేదా అన్నాడీఎంకే పార్టీలే శాసిస్తుండగా.. వీటి మధ్యలోకి ఈసారి‘తమిళ వెట్రి కళగం’ (టీవీకే) పార్టీతో సినీనటుడు విజయ్ ప్రవేశించారు. రాష్ట్రంలో 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ నిర్వహించగా.. 85.10 శాతం పోలింగ్ నమోదైంది. సీఎం స్టాలిన్ నేతృత్వంలోని అధికార డీఎంకేదే ఈసారి కూడా అధికారమని మె జారిటీ ఎగ్జిట్‌పోల్ సర్వేలు ప్రకటించాయి. ‘యాక్సిస్ మై ఇండియా’ మాత్రం విజయ్ పార్టీ ఏకంగా 120 వరకు సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. దీంతో ఫలితాలపై ఉత్కంఠ ఏర్పడింది. మరోవైపు అన్నాడీఎంకే–బీజేపీ కూటమి ప్రభుత్వ వ్యతిరేకత తమను గెలిపిస్తుందన్న ఆశతో ఉంది. ఒకవేళ విజయ్ పార్టీ గెలిస్తే తమిళనాడులో సరికొత్త రాజకీయ శకం మొదలైనట్లే. కాగా, రాష్ట్రంలో హంగ్ ఏర్పడే అవకాశముందన్న అంచనాలతో దళపతి విజయ్ తన పార్టీ అభ్యర్థులను అప్రమత్తం చేశారు. గెలిచేవారంతా వెంటనే పార్టీ ప్రధాన కార్యాలయంలో రిపో ర్టు చేయాలని ఆదేశించారు. వారిని ఓ రిసార్టుకు తరలించే ఆలోచనలో ఆయన ఉన్నట్లు సమాచారం. కేరళలో పోలింగ్‌కు ముందే కీలక పరిణామం చోటుచేసుకుంది. వామపక్ష కూటమి ఎల్డీఎఫ్‌ను వరుసగా రెండుసార్లు గెలిపించి చరిత్ర సృష్టించినసీఎం పినరయ్ విజయన్.. తనకు తానుగా సీఎం పేరును వదిలేసుకొని సంచలనం సృష్టించారు. తన సోషల్‌మీడియా ఖాతాలో ఆదివారం ఆయన కేరళ ముఖ్యమంత్రి అనే పదాన్ని తొలగించి సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు అనే పదాలను చేర్చారు. 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 9న ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఈసారి ఇక్కడ కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి గెలుపు ఖాయమని ఎక్కువ శాతం ఎగ్జిట్‌పోల్ సర్వేలు ప్రకటించాయి.

అస్సాంలో అధికారాన్ని నిలబెట్టుకోవటంపై బీజేపీ ధీమాగా ఉంది. ఎగ్జిట్‌పోల్ సర్వేలు కూడా మళ్లీ బీజేపీదే అధికారమని ప్రకటించాయి. ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా గెలుపుపై ధీమా వ్యక్తంచేస్తోంది. 126 అసెంబ్లీ స్థానాలున్న ఈ రాష్ట్రంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరిగిం ది. 2.50 కోట్ల ఓటర్లున్న ఇక్కడ.. 85.96 శాతం పోలింగ్ నమోదైంది. ఓట్ల లెక్కింపు కోసం 40 కేంద్రా లను ఏర్పాటు చేశారు. మొత్తం 722 మంది అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో మొత్తం 30 అసెంబ్లీ స్థానాల ఓట్ల లెక్కిం పు నేడు జరగనుంది. ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి నేతృత్వంలోని ‘ఏఐఎన్ఆర్సీ – బీజేపీ’ కూటమిదే మళ్లీ అధికారమని సర్వేలు తెలిపాయి. కాంగ్రెస్ – డీఎంకే కూటమి కూడా గెలుపుపై ధీమాగానే ఉంది.

# దురుసుగా ప్రవర్తిస్తే మళ్లీ దాడులు చేస్తాం

వాషింగ్టన్, మే 03



ఒకవేళ ఇరాన్ గనక దురుసుగా ప్రవర్తిస్తే ఆ దేశంపై దాడులు మళ్లీ ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఆయన శనివారం ఫ్లోరిడాలోని పామ్ బీచ్ నుంచి మియామీ వెళ్తూ విలేకరులతో మాట్లాడారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందం విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇరాన్ తప్పుగా ప్రవర్తిస్తే, ఏదైనా చెడు చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందన్నారు. ఇరాన్ పంపిన కొత్త ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నానని, దానిపై మళ్లీ మీడియాతో మాట్లాడతానని తెలిపారు. ఈ కొత్త ఆఫర్ కూడా తనకు అంతగా నచ్చలేదని పరోక్షంగా సంకేతాలిచ్చారు. తర్వాత ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గత 47 ఏళ్లుగా మానవాళిపై పాల్పడిన అకృత్యాలకు ఇరాన్ ఇంకా మూల్యం చెల్లించలేదని ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో ఇరాన్ నూతన ప్రతిపాదన అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని తాను భావించడం లేదన్నారు. ఇరాన్‌కు పెద్ద శిక్ష పడాల్సి ఉందని తేల్చిచెప్పారు. అయితే, పశ్చిమాసియాలో శాంతి సాధన విషయంలో ఇరాన్ కొత్త ప్రతిపాదన ఏమిటన్నది ఆయన బయటపెట్టలేదు. ఈ ప్రపోజల్‌ను ఇరాన్ గురువారం అమెరికాకు పంపిం చినట్లు తెలిసింది. గతంలో ఇరాన్ చేసిన ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించి విషయం విదితమే. దానిపై తాను సంతృప్తిగా లేనని ఆయన తేల్చిచెప్పారు. నూతన ప్రతిపాదన పట్ల ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ప్రతిస్పందించింది. చర్చల ద్వారా పరిష్కారాన్ని కోరుకుంటారా? లేక యుద్ధానికి తిరిగి వెళ్తారా? అనేది అమెరికా ఇష్టమని తేల్చిచెప్పింది. ఇప్పుడు బంతి అమెరికా కోర్టులోనే ఉందని ఇరాన్ విదేశాంగ శాఖ ఉప మంత్రి కజెమ్ ఘరీబాబాదీ పేర్కొన్నారు. దౌత్య మార్గాన్ని ఎంచుకుంటారో లేక ఘర్షణను కొనసాగిస్తారో వారే నిర్ణయించుకోవాలని ఉద్ఘాటించారు. తన జాతీయ ప్రయోజనాలు, భద్రతను కాపాడుకోవడమే తమకు ముఖ్యమని స్పష్టంచేశారు. ఇరాన్ 2 మార్గాలకు.. చర్చలకు లేదా యుద్ధానికి సిద్ధంగా ఉందని వెల్లడిం చారు. అమెరికా చేసిన 9 పాయింట్ల ప్రతిపా దనకు ప్రతిస్పందనగా ఇరాన్ 14 పాయింట్లతో ఈ కొత్త ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో అమెరికా దిగ్బంధనాన్ని ముగించడం, ఇరాన్, లెబనాన్‌లో యుద్ధానికి శాశ్వతంగా ముగింపు పలకడంపై ఒప్పం దం కుదుర్చుకోవాలని ఇరాన్ ప్రతిపాదించినట్లు సమా చారం. ఆయా అంశాలపై చర్చలకు ఒక నెల గడువు విధించింది. అటువంటి ఒప్పందం కుదిరిన తర్వాతే అణు కార్యక్రమంపై మరో ఒప్పందానికి వచ్చేందుకు మరో నెల రోజులపాటు చర్చలు కొనసాగించాలని పేర్కొంది. భవిష్యత్తులో ఎలాంటి దాడులు చేయకూడదని, తమ భద్రతకు హామీ ఇవ్వాలని ఇరాన్ డిమాండ్ చేసింది. అణ్వాయుధాల అభివృద్ధిని నిలిపివే స్తామంటూ ఇరాన్ స్పష్టమైన గ్యారంటీ ఇవ్వలేదని సమాచారం. హార్ముజ్‌ను తెరుస్తామని, తక్షణమే ఉద్రిక్తతలను తగ్గించే చర్యలపై దృష్టి సారిస్తామని ఇరాన్ వెల్లడించింది. అమెరికా ఈ ప్రాంతం నుంచి సైన్యాన్ని వెనక్కి తీసుకోవాలని, తమ చమురు ఎగుమతులపై ఆంక్షలు సహా ఆర్థిక ఆంక్షలను తొలగించాలని షరతు విధించింది. సముద్ర వాణిజ్యం, చమురు సరఫరా పునరుద్ధరణను అణు కార్యక్రమాల చర్చల నుంచి వేరు చేయాలన్నదే ఇరాన్ వ్యూహమని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ నిబంధనల కింద తమ అణు కార్యక్రమ హక్కులను అధికారికంగా గుర్తించాలని ఇరాన్ కోరుతోంది. ఏ ఒప్పందమైనా శాశ్వతంగా ఉంటుందని, ఏకపక్ష ఉపసంహరణకు తావులేదన్న హామీలు ఇవ్వాలని అంటోంది.

# మోకాళ్లపై కూర్చోబెట్టి.. తుపాకులు గురిపెట్టి

కరీంనగర్, మే 03 (ప్రజాతీర్పు)



ఆదివారం ఉదయం ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కాల్పుల మోతతో కలకలం రేగింది. జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెల రీస్‌లో బంగారం, ఆభరణాలు దోచుకున్న దొంగ లు..అడ్డువచ్చిన సిబ్బందిపై తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. ఇందులో తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రూ.2 కోట్లకు పైగా విలువైన కిలోన్నర బంగారం దొంగలు దోచుకున్నట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం..ఉదయం 11.06 గంటల ప్రాంతంలో ఐదుగురు వ్యక్తులు పీఎంజే జ్యువెలరీ షాపు వద్దకు వచ్చారు. తొలుత లోపలికి వచ్చిన ఒక వ్యక్తి 20 గ్రాముల గొలుసులు చూపించాలని అడిగాడు. ఆ వెంటనే మరో ఇద్దరు వచ్చి నగలు చూపాలని అడిగారు. వీరిద్దరిపై సేల్స్‌మాన్‌కు అనుమానం వచ్చి ఇన్‌చార్జికి చెప్పడంతో అతను నగలు చూపిస్తున్నాడు. ఆ సమయంలో ఇంకో ఇద్దరు ద్వారం వద్దే నిలబడ్డారు. ఈ క్రమంలో లోపల ఉన్న ముగ్గురూ తుపాకులు బయటకు తీసి తెలుగు, హిందీ భాషల్లో అరుస్తూ.. నగలు, బంగారం బయటికి తీయాలని బెదిరించారు. సిబ్బందిని మోకాళ్లపై కూర్చోబెట్టి చేతులు కట్టేశారు. తలలకు తుపాకులు గురిపెట్టారు. వీరిలో ఇద్దరు బంగారం, నగలు సర్దారు. ఈ క్రమంలో అక్కడ ఇన్‌చార్జిగా ఉన్న ముస్తాక్ దొంగలపై తిరగబడ్డాడు. మధుకర్, రాజేశ్, కమలాసన్ అనే సిబ్బంది కూడా ధైర్యం కూడగట్టుకుని ఎదురుతిరిగారు. దీంతో దుండగులు ఒక్కసారిగా ఫైర్ ఓపెన్ చేశారు. ముస్తాక్‌కు బుల్లెట్ తలను రాసుకుంటూ దూసుకెళ్లింది. దీంతో అతను అక్కడే కుప్పకూలాడు. మధుకర్‌కు బుల్లెట్ పేగుల వరకు వెళ్లింది. రాజేశ్‌కు కుడి భుజం, కమలాసన్‌కు ఎడమ భుజానికి తూటా గాయాలయ్యాయి. వీరిలో ముస్తాక్, మధుకర్ పరిస్థితి విషమంగా ఉంది. కాల్పులు జరుపుతూనే దొంగలు 11.11 గంటల కల్లా తాము వచ్చిన అపాచీ (తెలుపు), పల్సర్ (నలుపు) బండ్ల మీద శాతవాహన యూనివర్సిటీ, మల్కాపూర్, చింతకుంట మీదుగా సిరిసిల్ల వైపు పరారయ్యారు. మొత్తం దొంగతనం కేవలం 5 నిమిషాల్లోనే ముగియడం విశేషం. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు పలు బుల్లెట్ షెల్స్, ఒక మేగ్జిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దొంగల రాకపోకలకు సంబంధించి సీసీ టీవీల ఫుటేజీలను విశ్లేషిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారులపై తనిఖీలు చేస్తున్నారు. ఘటనా స్థలం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి కేవలం 100 మీటర్ల దూరంలోనే ఉండటం గమనార్హం. కాగా విషయం తెలిసిన వెంటనే బండి సంజయ్ వచ్చి పరిశీలించారు. ఆ వెంటనే ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మేయర్ శ్రీనివాస్‌లు కూడా ఘటనా స్థలానికి వచ్చారు.

పీఎంజే జ్యువెలరీస్‌లో క్లూస్ టీం పలు కీలక ఆధా రాలు సేకరించింది. ఐదుగురు దుండగులలో కేవలం ఒకరు మాత్రమే మాస్కు వేసుకున్నారు. మిగిలిన నలు గురి ఫొటోలు సేకరించిన పోలీసులు వారిని మహారా ష్ట్రకు చెందిన ఓ వర్గానికి చెందిన పాత నేరస్తుల ముఠాగా గుర్తించినట్లు సమాచారం. నిందితులంతా విదేశీ తుపాకులు వినియోగించడం, సిబ్బందిని మోకాళ్ల మీద కూర్చోబెట్టడం, తాళ్లతో కట్టేయడం చూస్తుంటే.. ఉగ్రశిక్షణ ఏమైనా పొందారా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పక్కనే బండి సంజయ్ ఆఫీసు సమీపంలో ఉండటంతో ఐబీ కూడా ఘటనపై ఆరా తీస్తోంది. ఘటనా స్థలాన్ని సీపీ గౌస్ ఆలం, ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు బాధితులను పరామర్శించారు. నలుగురు నిందితుల ఫొటోలను పోలీసు శాఖ విడుదల చేసింది. వీరి ఆచూకీ తెలిసినట్లయితే డయల్ 100, 87126 70744, 87126 70745 నంబర్లకు తెలియజేయాలని కోరింది. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సీపీ గౌస్ ఆలం చెప్పారు.



## వాతావరణమెలా ఉన్నా స్పష్టంగా చిత్రాలు

### విజయవంతమైన ‘దృష్టి’ ఉపగ్రహ ప్రయోగం

న్యూఢిల్లీ, మే 03 (ప్రజాతీర్పు)

బెంగళూరుకు చెందిన అంతరిక్ష స్టార్టప్ గెలాక్స్ఐ రూపొందించిన ‘దృష్టి’ ఉపగ్రహాన్ని ఆదివారం కాలిఫోర్నియా నుంచి స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్‌తో విజయవంతంగా ప్రయోగించారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ఆప్టోసార్ శాటిలైట్. అంటే దీనిలో ఒకే ప్లాట్‌ఫామ్‌లో ఎలక్ట్రో–ఆప్టికల్, సింథటిక్ ఎపెర్చర్ రాడార్ సెన్సర్లు ఉంటాయి. దీని ప్రత్యేకతేంటంటే.. సాధారణంగా కెమెరాలు పగలే ఫొటోలు తీయగలవు. ఇందులోని రాడార్ సెన్సర్లు వర్షం పడుతు న్నా, మేఘాలు అడ్డుగా ఉన్నా, చీకటిలోనైనా స్పష్టమైన చిత్రాలను తీస్తాయి. వ్యవసాయం, విపత్తు నిర్వహణ, రక్షణ, సముద్ర గస్తీ తదితర అంశాల్లో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఐదేళ్ల స్వదేశీ పరిశోధనల ఫలితంగా ఈ ఉపగ్ర హాన్ని రూపొందించారు. భారతదేశంలో ఓ ప్రైవేటు సంస్థ నిర్మించిన అతి పెద్ద ఉపగ్రహమిదే. 2030 నాటికి ఇలాంటి 10 ఉపగ్రహాలను రోదసిలోకి పంపి ఓ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని గెలాక్స్ఐ లక్ష్యంగా పెట్టుకుంది. ఉపగ్రహ ప్రయో గం విజయవంతం కావడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశా రు. ఆవిష్కరణలపట్ల భారత యువత మక్కువను ఈ ప్రయోగం చాటిచెబుతోందని ఆయన కొనియాడారు. ఈ ఘనత సాధించిన గెలాక్స్ఐ వ్యవస్థాపకులకు, మొత్తం బృందానికి ప్రధాని అభినందనలు తెలిపారు. భారత అంతరిక్షయానంలో ఇదో ముఖ్యమైన మైలురాయి అని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.



## హార్మూజ్‌ను దాటిన ఎల్పీజీ నౌక

న్యూఢిల్లీ, మే 03 (ప్రజాతీర్పు)

భారత్‌లో ద్రవీకృత పెట్రోలియం గ్యాస్(ఎల్పిజీ) కొరత కొంత వరకు తీరిపోయే అవకాశం వచ్చింది. 46,313 మెట్రిక్ టన్నుల ఎల్పిజీతో ఓ నౌక హార్మూజ్ జలసంధిని దాటేసి భార త్ దిశగా పయనం సాగిస్తోందని అధికార వర్గాలు వెల్లడించాయి. మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉన్న ఈ నౌక పేరు ఎంటీ సర్వశక్తి. అందులో 20 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 18 మంది భారతీయులే. ఈ నెల 2న హార్మూజ్‌లో కీలకమైన చెక్‌పాయింట్‌ను విజయవంతంగా దాటేసింది. ఈ నెల 13వ తేదీ కల్లా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి చేరుకుంటుందని అంచనా. భారత్‌లో సగంరోజు అవసరానికి సరిపడా ఎల్పిజీ ఈ నౌకలో ఉంది. గంటకు 12 నుంచి 14 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణిస్తోంది. ఆదివారం సాయంత్రానికి గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఉన్నట్లు తెలిసింది. సర్వశక్తి నౌకలోని సిబ్బంది, ఎల్పిజీ సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. గతంలో పర్షియన్ గల్ఫ్, భారత్‌లోని ఓడరేవుల మధ్య రాకపోకలు సాగించిన ఈ అతిపెద్ద గ్యాస్ నౌకను భారత ప్రభుత్వ యాజమాన్యంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అద్దెకు తీసుకుంది. ఇరాన్ నౌకలు, ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం ప్రారంభమైన తర్వాత హార్మూజ్‌ను దాటిన మొదటి భారత అనుబంధ చమురు నౌక సర్వశక్తి కావడం విశేషం. భారత జెండా లేదా భారత యాజమాన్యంలోని 14 నౌకలు ఇప్పటికీ హార్మూజ్ జలసంధి పశ్చిమ భాగంలో చిక్కుకుపోయి ఉన్నాయి.

## ప్రపంచ ఆరోగ్యానికి అమీబా ముప్పు!

న్యూఢిల్లీ, మే 03 (ప్రజాతీర్పు)

అమీబాల్లో చాలావరకు హానికరమైనవి కానప్పటికీ.. కొన్ని ప్రాణాంతకమైన ఇన్ఫెక్షన్లకు కారణం కావచ్చని చెబుతున్నారు. వేడిని, క్రిమిసంహారకాలను తట్టుకుని జీవించగల వాటి సామర్థ్యం వల్ల వాటిని నియంత్రించడం కష్టంగా మారుతుందని అంటున్నారు. కాబట్టి మెరుగైన నిఘా, నీటి శుద్ధి అత్యవసరమని సూచిస్తున్నారు. ఇటీవల ‘బయోకాంటెమినెంట్’ జర్నల్‌లో ప్రచురించిన వ్యాసంలో.. ఈ చిన్న జీవులు ప్రపంచ ఆరోగ్యానికి కొత్త ప్రమాదంగా మారుతున్నాయని పరిశోధకులు వివరించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, కాలం చెల్లిన నీటి సరఫరా, శుద్ధి వ్యవస్థల కారణంగా అమీబాలు వేగంగా వ్యాపిస్తున్నాయని అందులో పేర్కొన్నారు. నీటిలో జీవించే అమీబాల గురించి ఎవరికీ పెద్దగా తెలియకపోయినప్పటికీ.. వీటి నియంత్రణ, మంచి నీటి వ్యవస్థల నిర్వహణపై ఎక్కువ శ్రద్ధ వహించాలని తెలిపారు. అమీబాలు.. తడి నేల, మంచినీరు, మానవనిర్మిత నీటి వ్యవస్థల్లో నివసించే ఏకకణ జీవులు. ఇవి హానికరమైనవికావు. కానీ.. కొన్ని జాతులు అరుదుగా మానవులకు తీవ్రమైన అనారోగ్యాన్ని కలిగిస్తాయి. వీటిలో నాగ్లేరియా ఫౌలెరి రకం అమీబా ఒకటి. వీటినే మెదడును తినేసే అమీబాలు అనీ పిలుస్తారు.

# ఉడికిన ఉత్తర తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఆసిఫాబాద్ 2, మంచిర్యాల జిల్లాలో 2 మండలాల్లో వడగాలులు వీచాయి. ఆరు జిల్లాల్లో ఆదివారం అత్యధిక స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిజామాబాద్ జిల్లా బాల్కొండలో 45.8, జగిత్యాల జిల్లా మల్లాపూర్ 45.7, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి 45.4, ఆదిలాబాద్ జిల్లా బేల 45.3, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి 45.2, మంచిర్యాల జిల్లా భీమారం మండలంలో 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, ఏపీ, తమిళనాడు మీదుగా కొమొరిన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ఈ కారణంగా సోమ, మంగళ, బుధవారాల్లో ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పలు చోట్ల ఓ మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది.

### వడదెబ్బతో ఒకరి మృతి

భీంపూర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎండల తీవ్రత కారణంగా వడదెబ్బతో ఆదివారం ఒకరు మృతిచెందారు. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని వడ్‌గాం పంచాయతీ కార్మికుడు సలాం మాణిక్‌రావు (55) రెండు రోజులుగా ఎండ ప్రభావంతో అస్వస్థతకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం ఉపాధి కూలీలకు తాగు నీటిని తీసుకెళ్లి పంచాయతీకి చేరుకున్న అతడు స్పృహతప్పి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.



# పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న నిశాంత్ రెడ్డి

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే03**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో చిట్యాల శ్రీకాంత్-సరిత గార్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వారికి ఇల్లు మంజూరు కాగా నేడు వారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి గ్రామ సర్పంచ్ కాసరపు భవాని అరవింద్ గౌడ్ సర్పంచ్ కొలగాని జలంధర్ సురవేణి రవి వార్డు సభ్యులు శ్రీపతుల శంకరయ్య ఎండ్రికాయల గంగాధర్ కనకరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలో 'ప్రజావాణి' కార్యక్రమం ప్రారంభం

- ప్రజలకు మరింత చేరువలో సేవలు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 03**



ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఇకపై డివిజన్ స్థాయిలో కూడా నిర్వహిం చనున్నట్లు ఆదివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా రేపటి (సోమవారం) నుండి నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం, భైంసా సబ్ కలెక్టర్, కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. కలెక్టరేట్‌లో ఇప్పటికే నిర్వహిస్తున్న ప్రజావాణితో పాటు, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.డివిజన్ స్థాయి అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.జిల్లా కేంద్రానికి రాలేని మారుమూల గ్రామాల ప్రజలు తమ సమస్యలను స్థానికంగానే విన్నవించుకునే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. భూ భారతి,భూవివాదాలు, విద్యా, వైద్యం,పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర పౌర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.




# మంచిర్యాల ఐఎన్టియుసి 79 వ ఆవిర్భావ దినోత్సవం:

**(అరికిల్ల జయకుమార్, ప్రజాతీర్పు మంచిర్యాల మండల్) మే 3**

INTUC ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ లో గల కార్మికుని విగ్రహానికి పూలమాల సమర్పించిన ఐ ఎన్ టి యు సి కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల కొరకు పోరాటంలో ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు మరియు మెడికల్ బోర్డు విషయమైతేనేమి కార్మికుల సంతింటి కల విషయమై మరియు మారుపేర్ల సమస్యల కొరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి నాయకులు కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, శ్రమశక్తి అవార్డు గ్రహీత జెట్టి శంకర్రావు,గరిగె స్వామి,జీవన్ జోయెల్, బీంరావు, కలవేన శ్యామ్, మెండె వెంకటి,జక్కుల రాజేశం, అరుకాల శ్రీనివాస్ మరియు కేంద్ర రాష్ట్ర నాయకులు మరియు అదిక సంఖ్య లో కార్మికులు పాల్గొన్నారు.

# దేశంలో పత్రికా స్వేచ్ఛ పతనం మీడియా సంఘాల ఆందోళన




దేశంలో పత్రికా స్వేచ్ఛ ప్రస్తుత స్థితిగతులపై మీడియా సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ విడుదల చేసిన 2026 ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారత్ 157వ స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో ఆదివారం న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పలువురు మీడియా సంఘాల ప్రతినిధులు, ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు సీకే నాయక్, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి రాఘవన్ శ్రీనివాసన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారత్‌లో పత్రికా స్వేచ్ఛ పరిస్థితులు దిగజారాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పాత్రికేయులపై దాడులు యాదృచ్ఛికం నుండి ఉద్దేశపూర్వకంగా మారాయని అంతర్జాతీయ ప్రెస్ క్లబ్‌ల సంఘం అధ్యక్షుడు అవ్వాద్ అన్నారు. నిజం బయటకు రాకుండా అడ్డుకోవడానికి జరుగుతున్న వ్యవస్థీకృత ప్రయత్నమిదని అన్నారు. పాత్రికేయులకు సంఘీభావం అవసరమైన తరుణంలో సమన్వయంతో కూడిన ప్రతిఘటన జర్నలిస్ట్ సంఘాల నుంచి లేదంటూ సీకే నాయక్ వాపోయారు.

# పల్లెలకు శోభ తెస్తున్న ఇందిరమ్మ ఇండ్లు

## మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే03**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల దేవి కొండ గ్రామాలలో లబ్ధిదారులు కొత్తపల్లి వసంత రాములు చేని నాగరాజు సదువాల శ్రీనివాస్ లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోగా స్థానిక సర్పంచ్లు కుంటాల వనజ శ్రీనివాస్, నామ సురేందర్ రావు, తో కలిసి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ నిరంతరాయంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు కొనసాగుతున్నాయని రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గ్రామ గ్రామాన పల్లెలకు శోభ తెస్తున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు గత పది సంవత్సరాలు గ్రామాలలో ఇల్లు నిర్మాణం చేసుకోలేని పేదలందరికీ తెలంగాణ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా దాదాపు 80% లబ్ధిదారులు పిల్లనిర్మానం పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేస్తున్నారని అన్నారు వాటి వల్ల పల్లెలో కొత్త శోభాకాంతినిస్తుందని రాబోవు కాలంలో ధర్మపురి శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో అర్హులైన పేదలను గుర్తించి ఇల్లు మంజూరు ఇప్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో నంచర్ల ఉపసర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి మండల నాయకులు సంధి మల్లారెడ్డి కడారి తిరుపతి స్థానిక నాయకులు కుంటాల విష్ణు బాబు మేక రాయమల్లు తడగొండ శ్రీలత కుంటల లక్ష్మీకాంతం లైసెట్టి శంకరయ్య బొడ్డు సత్తయ్య సల్కం మహేందర్ లింగాల తిరుపతి పలువురు నాయకులు పాల్గొన్నారు



# రాజ్యాంగం కాగితంపై గీత కాదు.. ఆచరణలో మహాశక్తి

## మల్లన్నపేట సర్పంచ్ సిద్దెంకి లక్ష్మి-మల్లారెడ్డి

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ ) మే 03**

రాజ్యాంగం అనేది కేవలం కాగితంపై రాసిన అక్షరాల కూర్పు కాదని, అది సామాన్యుడికి రక్షణ కల్పించే ఒక మహాశక్తి అని మల్లన్నపేట గ్రామ సర్పంచ్ సిద్దెంకి లక్ష్మి-మల్లారెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమం నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ దంపతులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ శిల్పిగా బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, ఈ హక్కును కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తుచేశారు. ?ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాంగేమ్ కళ్యాణ్, ఐతరవేణి మధు, చెన్నాడి కృష్ణారావు, కాడబండ వెంకన్న, గాజం గంగయ్య శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి, సీపెల్లి పోశయ్య, జేరిపోతుల పోశయ్య, జేరిపోతుల సంతోష్‌తో పాటు పలువురు అంబేద్కర్ వాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అడవి సోమన్ పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మంథని, మే 03 (ప్రజాతీర్పు)**

మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసిఎస్ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ రైతులు, హామలీలతో కలిసి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దలింగాపూర్ క్రికెట్ జట్టుకు క్రికెట్ కిట్ అందజేత

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) మే 3**

యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ కప్ 2026 టోర్నమెంట్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియ రసమయి ఆధ్వర్యంలో పెద్దలింగాపూర్ క్రీడాకారులకు క్రికెట్ కిట్టు పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో పాలుగోన్నావారు గొడిశెల జితేందర్ గౌడ్, మాతిరెడ్డి కిషన్ రెడ్డి,మీసరగండ్ల అనిల్ కుమార్,ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ పసుల బాలరాజ్,మాజీ ఉప సర్పంచ్ ఎద్దు కుమార్,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొప్ప శ్రీనివాస్, పసుల బాబు,కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి,ల్యాగల బాగయ్య, మాతిరెడ్డి కిరణ్ రెడ్డి, పసుల నరసయ్య, జనగం శ్రీనివాస్,గొడిశెలరజనీకాంత్,పసుల రాజు, బొప్ప శ్రీకాంత్, కేతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, గొల్లపల్లి మల్లేశం,పాశం మల్లారెడ్డి, సూర శ్రీకాంత్, గంట మల్లేశం, జక్కుల చంద్రం, తదితరులు పాల్గొన్నారు.



# పలు వివాహా కార్యక్రమాల్లో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ్ రావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 03**

నిర్మల్ జిల్లా ముధోల్ నియోయోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వర్యులు మన ప్రియతమ నాయకులు గౌరవ బోస్లె నారాయణ్ రావు పటేల్ మాజీ శాసన సభ్యులు, ముధోల్ నియోజకవర్గం లోని పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూ వరులను,ఆశీర్వదించడం జరిగింది.ఈకార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చంద్రకాంత్,బోజరం పటేల్,ఓంప్రకాష్ ,దేవదాస్,శ్యామ్ రావు పటేల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఆధార్ కార్డ్ ఫార్మాట్ మార్చే యోచన లేదు

## క్యూఆర్ కోడ్ వార్తలపై కేంద్రం వివరణ



ప్రస్తుతమున్న 'ఆధార్ కార్డ్' ఫార్మాట్‌ను మార్చుతున్నట్టు వస్తున్న ఊహాగానాల్ని కేంద్రం కొట్టివేసింది. అలాంటి ప్రతిపాదనేదీ తమ ముందు లేదని, ఫొటోగ్రాఫ్, క్యూఆర్ కోడ్‌తో ఆధార్ కార్డును తీసుకొచ్చే ఆలోచనేదీ లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఈ ఏడాది చివరి నాటికి ఆధార్ కార్డ్ డిజైన్‌ను కేంద్రం మార్చబోతున్నదని సోషల్‌మీడియాలో ప్రచారం, మీడియా సంస్థల నివేదికలు ప్రజల్ని అనవసరంగా గందరగోళపరుస్తున్నాయి. ఇవన్నీ తప్పుడు వార్తలు' అని కేంద్రం తెలిపింది. ఆధార్ కార్డ్‌పై ఆధార్ నంబర్, పేరు, అడ్రస్ సహా ఇతర వ్యక్తిగత వివరాల స్థానంలో క్యూఆర్ కోడ్‌ను తీసుకొస్తున్నట్టు వస్తున్న వార్తల్ని కేంద్రం ఖండించింది. ఆధార్‌కు సంబంధించి సోషల్‌మీడియాలో వచ్చే పోస్ట్‌లపై ప్రజలు ఆధారపడవద్దని కోరింది.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మక్కా పంట దగ్ధం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 03**



అన్నదాతలకు అపార నష్టం నిర్మల్ జిల్లా కుబీర్ మండల పరిధిలోని రంజనీ తండాలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం,చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో చేతికొచ్చిన మక్కా (మొక్కజొన్న) పంట పూర్తిగా కాలి బూడిదవడంతో రైతులు,లబోదిబోమంటున్నారు. గ్రామంలోని పలు చోట్ల కూడా విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి మంటలు చెలరేగడంతోపంట పొలాలు అగ్నికి ఆహుతయ్యాయిరైతులను ఆదుకోవాలి: జాదవ్ వికాస్ నాయక్ డిమాండ్ఈ ఘటనపై సమాచారం అందుకున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జాదవ్ వికాస్ నాయక్ బాధితులను పరామర్శించారు. కాలిపోయిన పొలాలను పరిశీలించి,రైతులకు జరిగిన నష్టాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి పండించిన పంట కళ్లముందే కాలిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు.ఆయన ప్రధాన,డిమాండ్లు,నష్టపరిహారం,అగ్నిప్రమాదంలో పంట కోల్పోయిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం ప్రకటించాలి.పంట బీమా: నష్టపోయిన ప్రతి రైతుకు పంట బీమా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.విద్యుత్ శాఖ నిర్లక్ష్యం: పాతబడిన విద్యుత్ తీగలు, లూజ్ కాంటాక్ట్ వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని వెంటనే సరిచేయాలని డిమాండ్ చేశారు.ఆందోళన హెచ్చరిక:ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు స్పందించి బాధిత రైతులను ఆదుకోకుంటే, రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని జాదవ్ వికాస్ నాయక్ హెచ్చరించారు. కష్టాల్లో ఉన్న అన్నదాతలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

# మంథని నియోజకవర్గంలో ఎస్సీ కాంపొనెంట్ కింద 15 కోట్లతో సిసి రోడ్లు డ్రైన్ల అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

**మంథని, మే 03 (ప్రజాతీర్పు)**

మంథని నియోజకవర్గ పరిధిలోని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని 10 మండలాలకు ఎస్సీ కాంపొనెంట్ కింద సి సి రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనుల కోసం మొత్తం రూపాయలు 15 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇందులో పెద్దపల్లి జిల్లాకు రూ.7 కోట్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రూ.8 కోట్లు కేటాయించారు. పెద్దపల్లి జిల్లాలో మంథని మండలానికి రూ.330 లక్షలు మంజూరయ్యాయి. అడవిసోమన్‌పల్లి రూ.10 లక్షలు, అక్కేపల్లి రూ.5 లక్షలు, ఆరెంద రూ.5 లక్షలు, బెస్తపల్లి రూ.5 లక్షలు, భట్టుపల్లి రూ.5 లక్షలు, బిట్టుపల్లి రూ.5 లక్షలు, చిల్లపల్లి రూ.10 లక్షలు, చిన్నఓదెల రూ.5 లక్షలు, దుబ్బపల్లి రూ.5 లక్షలు, ఎక్లాస్‌పూర్ రూ.25 లక్షలు (ఎక్లాస్‌పూర్ రూ.15 లక్షలు, నెల్లిపల్లి రూ.5 లక్షలు, శాస్త్రుల్లపల్లి రూ.5 లక్షలు), గద్దలపల్లి రూ.10 లక్షలు, గాజులపల్లి రూ.10 లక్షలు, గోపాల్‌పూర్ రూ.5 లక్షలు, గుమ్నూర్ రూ.15 లక్షలు (గుమ్నూర్ రూ.5 లక్షలు, దంతలపల్లి రూ.5 లక్షలు, లక్ష్మీపూర్ రూ.5 లక్షలు), గుంజపడుగు రూ.30 లక్షలు, కాకర్లపల్లి రూ.10 లక్షలు, కన్నాల రూ.10 లక్షలు, ఖానాపూర్ రూ.10 లక్షలు, ఖాన్సాయిపేట రూ.5 లక్షలు, లక్కేపూర్ రూ.35 లక్షలు, మైదుపల్లి రూ.5 లక్షలు, మల్లారం రూ.10 లక్షలు, మల్లేపల్లి రూ.10 లక్షలు, నాగారం రూ.10 లక్షలు, నగరంపల్లి రూ.5 లక్షలు, నాగేపల్లి రూ.10 లక్షలు (నాగేపల్లి రూ.5 లక్షలు, స్వర్ణపల్లి రూ.5 లక్షలు), పోతారం రూ.10 లక్షలు, పుట్టపాక రూ.5 లక్షలు, సిరిపురం రూ.5 లక్షలు, సూరయ్యపల్లి రూ.10 లక్షలు, తోటగోపయ్యపల్లి రూ.5 లక్షలు, ఉప్పట్ల రూ.10 లక్షలు, వెంకటాపూర్ రూ.5 లక్షలు, విలోచవరం రూ.10 లక్షలు కేటాయించారు. ముత్తారం మండలానికి రూ.155 లక్షలు మంజూరయ్యాయి. అడవిశ్రీరాంపూర్ రూ.10 లక్షలు, ధర్యాపూర్ రూ.5 లక్షలు, హరిపురం రూ.5 లక్షలు, ఇప్పలపల్లి రూ.5 లక్షలు, జిల్లెల్లపల్లి రూ.5 లక్షలు, కేశనపల్లి రూ.10 లక్షలు, ఖమ్మంపల్లి రూ.10 లక్షలు, లక్కారం రూ.5 లక్షలు, మచ్చుపేట రూ.10 లక్షలు (మచ్చుపేట రూ.5 లక్షలు, శుక్రవారంపేట రూ.5 లక్షలు), మైదంబండ రూ.10 లక్షలు, ముత్తారం రూ.15 లక్షలు (ముత్తారం రూ.10 లక్షలు, సర్వారం రూ.5 లక్షలు), ఓడేడు రూ.35 లక్షలు, పారుపల్లి రూ.10 లక్షలు, పోతారం రూ.10 లక్షలు, సీతంపేట రూ.10 లక్షలు కేటాయించారు. రామగిరి మండలానికి రూ.135 లక్షలు మంజూరయ్యాయి. ఆదివారంపేట రూ.10 లక్షలు, బేగంపేట రూ.10 లక్షలు, బుధవారంపేట రూ.10 లక్షలు, చందనాపూర్ రూ.5 లక్షలు, జల్లారం (సింగరెడ్డిపల్లి) రూ.5 లక్షలు, కల్వచెర్ల రూ.10 లక్షలు, లద్నాపూర్ రూ.10 లక్షలు, లొంకకేసారం రూ.5 లక్షలు, ముస్త్యాల రూ.5 లక్షలు, నాగేపల్లి రూ.10 లక్షలు, నవాబ్‌పేట రూ.5 లక్షలు, పన్నూర్ రూ.10 లక్షలు, పెద్దంపేట రూ.5 లక్షలు, రాజాపూర్ రూ.10 లక్షలు, రత్నాపూర్ రూ.10 లక్షలు, సుందిళ్ళ రూ.10 లక్షలు,



వెంకట్రావుపల్లి రూ.5 లక్షలు కేటాయించారు. కమాన్‌పూర్ మండలానికి రూ.60 లక్షలు మంజూరయ్యాయి. గుండారం రూ.10 లక్షలు, జూలపల్లి రూ.10 లక్షలు, కమాన్‌పూర్ రూ.15 లక్షలు (కమాన్‌పూర్ రూ.10 లక్షలు, కిష్టంపల్లి రూ.5 లక్షలు), నాగారం రూ.5 లక్షలు, పెంచికల్‌పేట రూ.5 లక్షలు, పేరపల్లి రూ.5 లక్షలు, రొంపికుంట రూ.5 లక్షలు, సిద్ధిపల్లి రూ.5 లక్షలు కేటాయించారు. పాలకుర్తి మండలానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి. బామ్లానాయక్ తండా రూ.5 లక్షలు, జీడీ నగర్ రూ.5 లక్షలు, కన్నాల రూ.5 లక్షలు, రాణాపూర్ రూ.5 లక్షలు కేటాయించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాటారం మండలానికి రూ.250 లక్షలు మంజూరయ్యాయి. ఆదివారంపేట రూ.20 లక్షలు, అంకుసాపూర్ రూ.10 లక్షలు, బయ్యారం రూ.10 లక్షలు, చిద్నేపల్లి రూ.20 లక్షలు (చిద్నేపల్లి రూ.10 లక్షలు, దంతలపల్లి రూ.5 లక్షలు, బొప్పారం రూ.5 లక్షలు), చింతకాని రూ.10 లక్షలు, దామెరకుంట రూ.15 లక్షలు (దామెరకుంట రూ.10 లక్షలు, లక్ష్మీపూర్ రూ.5 లక్షలు), ధన్వాడ రూ.10 లక్షలు, ధర్మసాగర్ రూ.10 లక్షలు, గంగారం రూ.10 లక్షలు, గుమ్మళ్ళపల్లి రూ.5 లక్షలు, గుండ్రాత్‌పల్లి రూ.5 లక్షలు, ఇబ్రహీంపల్లి రూ.5 లక్షలు, జాదరావుపేట రూ.5 లక్షలు, కాటారం రూ.15 లక్షలు (కాటారం రూ.10 లక్షలు, గారెపల్లి రూ.5 లక్షలు), కొత్తపల్లి రూ.10 లక్షలు, మద్దులపల్లి రూ.5 లక్షలు, మేడిపల్లి రూ.10 లక్షలు (మేడిపల్లి రూ.5 లక్షలు, బస్వాపూర్ రూ.5 లక్షలు), నస్తూర్‌పల్లి రూ.5 లక్షలు, ఒడిపిలవంచ రూ.5 లక్షలు, ప్రతాపగిరి రూ.15 లక్షలు (ప్రతాపగిరి రూ.5 లక్షలు, మద్రిపల్లి రూ.5 లక్షలు, దేవునిపల్లి రూ.5 లక్షలు), రేగులగూడెం రూ.30 లక్షలు (రేగులగూడెం రూ.5 లక్షలు, గోపాల్‌పూర్ రూ.5 లక్షలు, దేవరాంపల్లి రూ.15 లక్షలు, బూడిదిపల్లి రూ.5 లక్షలు), శంకరంపల్లి రూ.10 లక్షలు, వీరాపూర్ రూ.5 లక్షలు, విలాసాగర్ రూ.5 లక్షలు కేటాయించారు. మహాముత్తారం మండలానికి రూ.175 లక్షలు మంజూరయ్యాయి. బోర్లగూడెం రూ.15 లక్షలు (బోర్లగూడెం రూ.10 లక్షలు, గజరాంపల్లి రూ.5 లక్షలు), గండికామారం రూ.5 లక్షలు, జీలపల్లి రూ.5 లక్షలు, కనుకునూర్ రూ.10 లక్షలు, కొర్లకుంట రూ.10 లక్షలు, మాదారం రూ.5 లక్షలు, మహబూబ్‌పల్లి రూ.5 లక్షలు, మహాముత్తారం రూ.20 లక్షలు (మహాముత్తారం రూ.10 లక్షలు, దౌతుపల్లి రూ.5 లక్షలు, దొబ్బలపాడు రూ.5 లక్షలు), ములుగుపల్లి రూ.5 లక్షలు, నల్లగుంట మీనాజీపేట రూ.10 లక్షలు, నర్సింగాపూర్ రూ.5 లక్షలు, నిమ్మగూడెం రూ.5 లక్షలు, పెగడపల్లి రూ.10 లక్షలు, పోలారం రూ.5 లక్షలు, ప్రేమ్‌నగర్ రూ.5 లక్షలు, రెడ్డిపల్లి రూ.5 లక్షలు, రేగులగూడెం రూ.10 లక్షలు, సింగంపల్లి రూ.5 లక్షలు, సింగారం రూ.5 లక్షలు, స్తంభంపల్లి (పీకే) రూ.5 లక్షలు, స్తంభంపల్లి (పీపీ) రూ.5 లక్షలు, వజినేపల్లి రూ.5 లక్షలు, యామన్‌పల్లి రూ.10 లక్షలు, యత్నారం రూ.5 లక్షలు కేటాయించారు. మహదేవ్‌పూర్ మండలానికి రూ.145 లక్షలు మంజూరయ్యాయి. అంబట్‌పల్లి రూ.10 లక్షలు, అన్నారం రూ.10 లక్షలు, బెగ్లూర్ రూ.5 లక్షలు, బొమ్మాపూర్ రూ.10 లక్షలు, బ్రాహ్మణపల్లి రూ.5 లక్షలు, చంద్రుపల్లి రూ.10 లక్షలు, ఎడపల్లి రూ.10 లక్షలు, ఎల్కేశ్వరం రూ.5 లక్షలు, ఎన్కపల్లి రూ.10 లక్షలు (ఎన్కపల్లి రూ.5 లక్షలు, కిస్టారావుపేట రూ.5 లక్షలు), కాళేశ్వరం రూ.10 లక్షలు, కుదురుపల్లి రూ.10 లక్షలు, మద్దులపల్లి రూ.5 లక్షలు, మహదేవ్‌పూర్ రూ.10 లక్షలు, మెట్‌పల్లి రూ.5 లక్షలు, పల్గుల రూ.10 లక్షలు (పల్గుల రూ.5 లక్షలు, కుట్లం రూ.5 లక్షలు), పెద్దంపేట రూ.5 లక్షలు, రాపల్లికోట రూ.5 లక్షలు, సూరారం రూ.10 లక్షలు కేటాయించారు. మల్హర్‌రావు మండలానికి రూ.160 లక్షలు మంజూరయ్యాయి. అడ్వాలపల్లి రూ.5 లక్షలు, అన్సాన్‌పల్లి రూ.10 లక్షలు, చిన్నతూండ్ల రూ.5 లక్షలు, దుబ్బపేట రూ.10 లక్షలు, ఎడ్లపల్లి రూ.30 లక్షలు, ఇప్పలపల్లి రూ.10 లక్షలు, కొండంపేట రూ.10 లక్షలు, కొయ్యూరు రూ.10 లక్షలు, మల్లంపల్లి రూ.5 లక్షలు, మల్లారం రూ.5 లక్షలు, నాచారం రూ.5 లక్షలు, పెద్దతూండ్ల రూ.15 లక్షలు (పెద్దతూండ్ల రూ.10 లక్షలు, గాదంపల్లి రూ.5 లక్షలు), రుద్రారం రూ.20 లక్షలు, తాడిచెర్ల రూ.10 లక్షలు, వల్లెంకుంట రూ.10 లక్షలు కేటాయించారు. పలిమెల మండలానికి రూ.70 లక్షలు మంజూరయ్యాయి. దమ్మూర్ రూ.10 లక్షలు (దమ్మూర్ రూ.5 లక్షలు, తిమ్మేటిగూడెం రూ.5 లక్షలు), లెంకలగడ్డ రూ.10 లక్షలు, మోదేడు రూ.10 లక్షలు, ముకునూరు రూ.10 లక్షలు, నీలంపల్లి రూ.10 లక్షలు, పలిమెల రూ.10 లక్షలు (పలిమెల రూ.5 లక్షలు, బోడాయిగూడెం రూ.5 లక్షలు), పంకెన రూ.5 లక్షలు, సర్వాయిపేట రూ.5 లక్షలు కేటాయించారు. మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, పాలకుర్తి, కాటారం, మహాముత్తారం, మహదేవ్‌పూర్, మల్హర్‌రావు, పలిమెల మండలాలకు ఎస్సీ కాంపొనెంట్ కింద రూ.15 కోట్ల నిధులు మంజూరు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, గ్రామపంచాయితీ సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, భైంసా ప్రజా తీర్పు) మే 03**



ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సహకారం తో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు పాటు పడతానని దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి అన్నారు. ఆదివారం దేగాం గ్రామం లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉందన్నారు.ప్రతి పేదవాడి కి స్వంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత ప్రభుత్వ హయం లో పదేళ్ల లో ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. అర్హులందరికీ దశలవారిగా ఇల్లు మంజూరు చేయించేం దుకు,కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో పాటు వార్డు సభ్యులు . పాతర్ల నరేశ్ ముదిరాజ్, పోల్కం కవిత ముదిరాజ్ లక్కడి ఆనంద్ ముదిరజ్,మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సాధారణ కుటుంబం నుంచి ఎంబీబీఎస్ వరకు.. ఆలుకా సాయి తేజశ్రీ విజయ ప్రస్థానం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మే 03**

మంచిర్యాల జిల్లా మందమరి మండలం రామకృష్ణాపూర్ ఆర్కే-1 సుభాష్‌నగర్‌కు చెందిన ఆలుకా సాయి తేజశ్రీ విద్యాభ్యాసంలో ప్రతిభ కనబరిచి ముందుకు సాగుతోంది. ఆమె ప్రాథమిక విద్యను రామకృష్ణాపూర్‌లోని తవక్కల్ హై స్కూల్‌లో నర్సరీ నుంచి 4వ తరగతి వరకు అభ్యసించినది. అనంతరం కరీంనగర్ జిల్లా చింతకుంటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలికల సంస్థలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివినది. ఇంటర్మీడియట్ విద్యను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో పూర్తి చేసినది. ప్రస్తుతం హైదరాబాద్ సనత్‌నగర్‌లోని ఇఎస్ఐ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ విద్యను పూర్తి చేసి ఇటీవల పట్టా పొందినది. ఆమె తండ్రి ఆలుకా పున్నం జీవనాధారం కోసం ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుండగా, తల్లి అంగన్వాడీ హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సాయి తేజశ్రీ కష్టపడి చదువుకుని వైద్య విద్యలో ప్రవేశం సాధించి ఎంబీబీఎస్ పూర్తి చేయడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

# గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న తాళ్లగురజాల పోలీసులు

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 3**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామంలో దాగం రోహిత్ తండ్రి చంద్రయ్య అను వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా గంజాయి కలిగి ఉన్నాడని వచ్చిన సమాచారం మేరకు తాళ్ల గురజాల ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో కలిసి బట్వాన్ పల్లి గ్రామానికి వెళ్లి,ఆ వ్యక్తి ఇంటిని సెర్చ్ చేయగా అతని ఇంటిలో ఎండు గంజాయి దొరికినది. గంజాయి ఎక్కడిదని అడుగగా అతను ఇట్టి గంజాయి ని మహారాష్ట్ర నుండి తీసుకువచ్చి తన స్నేహితుడు అయిన జుమ్మిడి రాజశేఖర్ తో కలిసి చిన్న చిన్న ప్యాకెట్స్ తయారు చేసి చుట్టుపక్కల గంజాయి తాగే వారికి అమ్ముతామని, తెలిపాడు రాజశేఖర్ యొక్క ఇంటిలో కూడా ఎండు గంజాయి ఉన్నదని చెప్పగా మేము రాజశేఖర్ యొక్క ఇంటిని సెర్చ్ చేయగా అతని ఇంటిలో కూడా గంజాయి ఎండు గంజాయి దొరికినది. తర్వాత రాజశేఖర్ ఉంటున్న ఇంటి చుట్టుప్రక్కల వెతకగా అతని ఇంటి వెనుక గల పెరడు లో రెండు గంజాయి మొక్కలు కనిపించాయి. గంజాయి మొక్కల గురించి వారిని ప్రశ్నించగా మహారాష్ట్ర నుండి ఎండు గంజాయి తీసుకురావడం ఎందుకు ఇక్కడే గంజాయి మొక్కలు



నాటితే ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని గంజాయి విత్తనాలు నాటి మొక్కలు పెంచుతున్నామని చెప్పారు. వెంటనే వారి ఇద్దరి నుండి 690 గ్రాములు ఎండు గంజాయి మరియు రెండు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని వారి ఇద్దరిపై నిషేదిత మారకద్రవ్యాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ గారు వారిని రిమాండ్ కి తరలించడం జరిగింది.ఎవరైనా నిషేదిత మత్తు పదార్థాలు కల్గియున్న, అమ్మినా, రవాణా చేసినా, గంజాయి మొక్కలు పెంచినా, మత్తు పదార్థాలు సేవించినా చట్ట ప్రకారం నేరం కావున, కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాళ్ల గురజాల ఎస్సై రామకృష్ణ తెలిపారు

# టామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఇంగ్లీష్ శిక్షణ

## మే 5 నుండి ప్రారంభం..

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 3**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని నిరుద్యోగ యువత విద్యార్థులు మరియు గృహిణుల నైపుణ్యాలను పెంపొందిం చేందుకు టామ్ ఫౌండేషన్ ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది. దివంగత తాళ్లపల్లి లక్ష్మి జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఇంగ్లీష్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత కాలంలో ఉద్యోగ ఉపాధి అవకాశాల సాధనలో ఆంగ్ల భాషా నైపుణ్యం అత్యంత కీలకంగా మారిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ముప్పై రోజుల ప్రత్యేక శిక్షణ...ఈ శిక్షణా కార్యక్రమం మొత్తం 30 రోజుల పాటు కొనసాగుతుంది. ఇందులో ముఖ్యంగా ఆంగ్ల భాషా ప్రాథమిక అంశాలైన వ్యాకరణం వాక్య నిర్మాణం మరియు రోజువారీ సంభాషణల్లో ఉపయోగించే కమ్యూనికేషన్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణ ఇస్తారు. వీటితో పాటు యువతకు పోటీ ప్రపంచంలో రాణించేందుకు అవసరమైన ఇంటర్వ్యూ నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే వ్యక్తిత్వ వికాస తరగతులు కూడా నిర్వహిస్తారు. నైపుణ్యం కలిగిన శిక్షకుల ద్వారా ఈ తరగతులు బోధించబడతాయి. ఈ శిక్షణలో చేరడానికి విద్యార్థులు నిరుద్యోగ యువతీ యువకులు మరియు గృహిణులు అర్హులు. ఇప్పటికే మే 1 నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. మే 5వ తేదీ నుండి శిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయి. శిక్షణ పూర్తిగా ఉచితం అయినప్పటికీ సీట్లు పరిమితంగా ఉన్నందున ఆసక్తి గల వారు త్వరగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ శిక్షణకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం మరియు పేరు నమోదు చేసుకోవడానికి రాధిక సదేశ్ కుమార్ ను ఫోన్ నంబర్ 9866920170 లో సంప్రదించవచ్చు. బెల్లంపల్లి ప్రాంతంలోని అర్హులైన వారందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టామ్ ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు.

# డివిజన్ స్థాయిలో 'ప్రజావాణి' కార్యక్రమం ప్రారంభం

- ప్రజలకు మరింత చేరువలో సేవలు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 03(ప్రజాతీర్పు )**



ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఇకపై డివిజన్ స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా రేపటి (సోమవారం) నుండి నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం, భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. కలెక్టరేట్‌లో ఇప్పటికే నిర్వహిస్తున్న ప్రజావాణితో పాటు, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు. డివిజన్ స్థాయి అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా కేంద్రానికి రాలేని మారుమూల గ్రామాల ప్రజలు తమ సమస్యలను స్థానికంగానే విన్నవించుకునే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.భూ భారతి, భూ వివాదాలు, విద్యా, వైద్యం, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర పౌర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.



# మే 11--13 తేదీలలో ఇల్లందులో అఖిల భారత ఐక్య రైతు జాతీయ మహాసభలు -- విజయవంతం చేయండి

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 3**

ఇల్లందు:అరునోదయ కళాకారులు అగ్రగామి ధళం గా ఉండి కళా ప్రదర్శనలు నిర్వహిస్తుందని అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ , అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజి తెలిపారు. ఇల్లందు పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో ఆదివారం అరుణోదయ రాష్ట్ర కమిటీ సమావేశం బుర్రరాఘవులుఅధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశంలో మోడీ ప్రభుత్వం రైతు పక్షపాతంగా వ్యవహరిస్తూ దళారీ పాలన కొనసాగిస్తుందని ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఉన్న రైతులను ఏకం చేసి ఐక్య రైతు మహాసభలు ఏఐ యూకేఎస్ ఆధ్వర్యంలో మొట్టమొదటి జాతీయ మహాసభలు ఇల్లందులో జరుగుతున్నాయని ఈ మహాసభలకి వేలాది మంది రైతులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రజా కళాకారులుగా వారికి స్వాగతం పలుకుతూ ప్రదర్శనలో,సభా వేదికలపై అనేక కళారూపాలను ప్రదర్శించడం జరుగుతుందని వారు తెలిపారు. రైతు మహా ప్రదర్శనలో 500 మంది కళాకారులు హాజరై డప్పు కళాకారులు,గొంగడి బృందం, కోలాట బృందం, ఆదివాసి బంజారా కళా నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడతాయని వారు అన్నారు. ఈ మహాసభల సందర్భంగా రైతు కష్టాలపై కొత్త పాటల రచనలు, స్ట్రీట్ ప్లే లాంటి ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. రచయితలు, సాహితీవేత్తలు, కళాకారులు తమ మద్దతుని తెలిపి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అరుణోదయ రాష్ట్ర నాయకులు గడ్డం లక్ష్మణ్, సత్యనారాయణ, యోగానందం, ఆరెంపుల వెంకన్న, రాములు, గడ్డం ముత్యాలరావు, పాల్గొన్నారు.

# రీల్స్ కోసం వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి!

రీల్స్‌తో పాపులర్ కావాలన్న పిచ్చితో కొందరు పిల్లలు చేసిన ప్రయత్నం ప్రాణాంతకంగా మారింది. ఉత్తరప్రదేశ్ సిద్ధార్థ్‌నగర్‌లో శనివారం ఐదుగురు పిల్లలు 60 అడుగుల ఎత్తులో ఉన్న వాటర్‌ట్యాంక్ ఎక్కి.. ఊహించని ప్రమాదంలో చిక్కుకున్నారు. సరైన అవగాహన లేకుండా వీరు చేసిన ఈ సోషల్‌మీడియా స్టంట్ భయానకంగా మారింది. ముగ్గురు పిల్లలు వాటర్‌ట్యాంక్ పై నుంచి కిందికి దిగుతుండగా, వారి బరువుకు అక్కడి నిచ్చెన విరిగిపోయింది. దీంతో ఆ ముగ్గురు పిల్లలు 50 అడుగుల ఎత్తు నుంచి కిందికి పడిపోయారు. ఈ ఘటనలో 13 ఏండ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మరో ఇద్దరు పిల్లలు వాటర్‌ట్యాంక్‌పైన్నే చిక్కుకోగా, ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్‌తో వారిని సురక్షితంగా కిందికి చేర్చారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డీ

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు బైంసా) మే 03**

నిర్మల్ జిల్లా కుంటాల మండలం కల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన రజినీకాంత్,తోందురు సురేందర్,కుటుంబాలను,మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డీ ఆదివారం పరామర్శించారు.మృతుల మరణవార్త తెలుసుకున్న గ్రామానికీ చేసుకున్న ఆయన,వారి కుటుంబలకు ప్రగాఢ సానుభూతి తెలియేశారు.ఈ సంధర్బంగా కుటుంబ సభ్యులనూ ఓదారుస్తూ జరిగిన ఘటన తీరనిలోటని పేర్కోన్నారు. కష్ట సమయంలో గ్రామస్థులు అందరు వారికీ అండగా నిలవాలని,సూచించారు.మృతుల కుటుంబాలకు అవసరమై సాహాయం అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగె గ్రామంలో ఇలాంటి సంఘటనలు మరల జరగకుండ ఉండాలని ,జాగ్రత్తలు తీసుకోవాలనీ,ప్రజలు పరస్పర సహకరం పెంపోదించాలని,అన్నారు. గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై మృతులకు నివాళులు అర్పించి తమ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న,మాజీ అత్మ డైరక్టర్ పోతారెడ్డి,రమణ గౌడ్,బద్ధం మోహన్ రెడ్డి, నాగరావ్, రాజేశ్వర్,ముత్తన్న, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు కలిసి కుటుంబాలను పరామర్శించడం ద్వార మానసిక దైర్యం చేకూరింది.అని పేర్కొన్నారు.

## ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం.. పారిశుధ్య కార్మికుల సమిష్టి కృషి తో సిద్దిపేట కు 22 అవార్డు లు

- సిద్దిపేట కు అవార్డు లు వచ్చాయంటే అది మన పారిశుధ్య కార్మికుల ఘనతే...
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు...

**సిద్దిపేట జిల్లా మే 03 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

పారిశుధ్య కార్మికుల కష్టం ఫలితంగానే ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందంగా జీవించగలుగుతున్నారని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. అందరి క్షేమం కోసం నిరంతరం కష్టపడుతున్న పారిశుధ్య కార్మికులను గౌరవించుకోవడం మనందరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. సిద్దిపేట మున్సిపల్ పరిధి రెండవ వార్డు నర్సాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బెల్లె సరిత,రాములు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సన్మానం, దుస్తుల పంపిణీ, పదవ తరగతి ఫలితాలు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి మంచి కార్యక్రమం కు రావడం సంతోషం గా ఉందన్నారు.. సిద్దిపేట పట్టణం పచ్చ ధనంగా, పరిశుభ్రంగ ఉండటానికి పారిశుధ్య కార్మికుల కృషి.. సిద్దిపేట పట్టణం కు 22 అవార్డులు వచ్చాయి అంటే మున్సిపల్ కౌన్సిల్, ప్రజల భాగస్వామ్యం, పారిశుధ్య కార్మికుల సమిష్టి కృషి తో పట్టణాన్ని అందగా తీర్చి దిద్దు కున్నామని చెప్పారు.. నర్సీపూర్ లో అంబేద్కర్ విగ్రహం రాజ్యాంగ నిర్మాతకు నిలువుటద్ధం గా ఉందన్నారు.. జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని గమ్యంగా చేసుకొని... ఆ లక్ష్యాన్ని సాధించేందుకు బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. బెల్లే సరిత ఉద్యోగం సాధించిన తర్వాత తన మొదటి జీతంతో ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని సంకల్పంతో కార్మికులకు దుస్తుల పంపిణీ చేయడం, పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి సన్మానం చేయడం గొప్ప కార్యక్రమం అన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు పాలుగోన్నారు.



## మన ఖానాపూర్ మన బాధ్యత

వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్

**ఖానాపూర్,మే 3(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని 6వ వార్డులో స్వచ్ఛతే సేవ అనే లక్ష్యంతో మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి పరిశుభ్రత మొదటి అడుగు అని అన్నారు.ప్రతి ఇంటి వద్ద చెత్తను తడి,పొడి చెత్తను వేరు చేయడం, రోడ్లపై చెత్త వేయకుండా ఉండటం, డ్రైనేజ్ వ్యవస్థను కాపాడుకోవడం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.అంతేకాకుండాస్వచ్ఛ సర్వేక్షణలో మంచి ర్యాంక్ సాధించాలంటే ప్రజల సహకారం అత్యంత కీలకం అని పేర్కొన్నారు.ప్రతి పౌరుడు తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే ఖానాపూర్ ఆదర్శ పట్టణంగా మారుతుందని అన్నారు.మన ఖానాపూర్ మన బాధ్యత అనే నినాదంతో అందరూ కలిసికట్టుగా పని చేస్తే స్వచ్ఛతలో ముందంజలో నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భార్య వేధింపులతో ఢిల్లీ జడ్జి ఆత్మహత్య!



ఢిల్లీలోని కర్కర్దూమ దిగువ కోర్టులో న్యాయాధికారిగా పనిచేస్తున్న అమన్ కుమార్ శర్మ(30) శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతుడి బంధువు కథనం ప్రకారం.. భార్య వేధింపులకు తట్టుకోలేక ఆమె చున్నీతోనే ఆయన ఉరేసుకొని చనిపోయారు. మృతుడి భార్య స్వాతి కూడా న్యాయాధికారే. అమన్ మృతికి ముందు రెండు రోజుల పాటు వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. చనిపోవడానికి ఒక రోజు ముందు అమన్ తన తండ్రికి ఫోన్ చేసి తాను తీవ్రంగా కలత చెందానని..బతకడం కష్టమైపోయిందని ఆవేదన చెందారు. ఆ తర్వాత శనివారం మళ్లీ స్వాతి భర్తతో గొడవ పడింది. ఆ తర్వాత కాసేపటికే అమన్ కుమార్ బాత్రూమ్లో చున్నీతో ఉరేసుకొని చనిపోయి కనిపించారు.

# ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు.
- తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ఉండలేమంటూ స్థానికుల ఆవేదన.

**కూకట్పల్లి, మే 03 (ప్రజాతీర్పు) :**



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ షంషీగూడ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ మజీద్ గల్లి లైన్ బ్లాక్ నెంబర్ 143 నివాస గృహాల మధ్య తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ముక్కుమూసుకొని ఉండాల్సిన దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత మూడు నెలలకు పైగా ఎల్లమ్మ బండ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వార్డు, మున్సిపల్ కార్యాలయంలో ఒకటికి, రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని ఆ డివిజన్ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తంతా నెలల తరుబడి పేరుకపోవడంతో గాలి వీచిన సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని, అప్పుడు ఇళ్లలో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు.మురికి నీరు కాలనీలో రోడ్లపైనే పొంగి పొర్లుతూ ఉండటం వలన దోమలు, పందులు,స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తీవ్రమైన ఆవేదన వ్యకం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు సైతం రాత్రి వేళల్లో వచ్చి ఇక్కడి చెత్తను పడేసి వెళుతున్నారని వాపోతున్నారు.ఈదురు గాలులకు చెత్తంతా ఇళ్లలోకి వస్తుండటం మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొంటున్నారు. మున్సిపల్ సంబంధిత పారిశుధ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ పైప్లైన్ వ్యవస్థ లేకపోవడం, తరచుగా డ్రైనేజీ లీకేజీలు, పూడిక తీయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మున్సిపల్ అధికారలు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.




## ఖలిస్థాన్ తీవ్రవాదులతో జాతీయ భద్రతకు ముప్పు

కెనడా నిఘా ఏజెన్సీ నివేదిక

ఒట్టావా, మే 3: ఖలిస్థాన్ వేర్పాటువాదుల విషయంలో కెనడా కీలక నిర్ణయం తీసుకుంది. ఖలిస్థాన్ వేర్పాటువాదులు తమ దేశ జాతీయ భద్రతకు ముప్పుగా కెనడా సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ ప్రకటించింది. తమ హింసాత్మక తీవ్రవాద ఎజెండాను కెనడాలో ప్రచారం చేయడానికి వేర్పాటువాదుల బృందం వివిధ సంస్థలను వాడుకుంటున్నదని పేర్కొన్నది. ఆదివారం ఈ మేరకు '2025 పబ్లిక్ రిపోర్ట్'ను విడుదల చేసింది. కెనడా కేంద్రంగా ఖలిస్థాన్ వేర్పాటువాదుల (సీబీకేఈ) హింసాత్మక కార్యకలాపాలు ఈ దేశానికి, కెనడా ప్రయోజనాలకు ముప్పుగా నివేదిక పేర్కొన్నది. 'కెనడా పౌరులతో సంబంధాలు కొనసాగిస్తున్న సీబీకేఈ.. తీవ్రవాద ఎజెండా ప్రచారానికి వారిని ఉపయోగించుకుంటున్నది. అమాయక పౌరుల నుంచి నిధులు సేకరించి, వాటిని హింసాత్మక కార్యకలాపాల వైపు మళ్లిస్తున్నది' అని నివేదిక తెలిపింది. నివేదికను కెనడా ప్రభుత్వ వెబ్సైట్లో అందుబాటులోకి తీసుకొచ్చింది. జస్టిన్ ట్రూడో తర్వాత కెనడా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మార్క్ కార్నీ.. భారత్తో ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఎమర్జెన్సీ డోర్ తెరచి.. కిందికి దూకేసి!

చెన్నై ఎయిర్పోర్ట్లో టెన్షన్ రేపిన ప్రయాణికుడు




ఎయిర్ అరేబియా విమానం ఆదివారం ఉదయం చెన్నై విమానాశ్రయంలో దిగి రన్ వేపై వెళుతున్నప్పుడు ఒక ప్రయాణికుడు(34) అత్యవసర ద్వారాన్ని తెరచి కిందికి దూకిన ఘటన ఉత్కంఠను రేపింది. విమానాశ్రయ అధికారుల వివరాల ప్రకారం.. షార్జా నుంచి చెన్నై వచ్చిన విమానంలో ఈ ఘటన జరిగింది. ప్రయాణికుడి అనుచిత చర్యను గమనించిన వెంటనే పైలట్ విమానాన్ని ఆపేసి ఎయిర్పోర్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. భద్రతా సిబ్బంది, బాంబు నిర్వీర్య దళం వెంటనే అక్కడికి చేరుకొని సదరు ప్రయాణికుడిని అదుపులోకి తీసుకొన్నారు. అతడి మానసిక స్థితిని పరిశీలిస్తున్నారు. అతడు అలా ఎందుకు దూకాడో విచారణ చేస్తున్నారు. పైలట్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. నిందితుడిని పుదుక్కొట్టై వాసిగా గుర్తించారు.



## అంతరిక్షంలోకి భారత దృష్టి.. కక్ష్యలోకి చేరిన శాటిలైట్

భారత అంతరిక్ష పరిశోధనలో మరో చారిత్రక ఘట్టం నమోదైంది. భారత అతిపెద్ద ప్రైవేట్ ఉపగ్రహం 'మిషన్ దృష్టి' రోదసి ప్రయోగం విజయవంతమైంది. ఆదివారం అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి 'స్పేస్ ఎక్స్'కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టారు. ప్రపంచంలోనే మొట్టమొదటి 'ఆప్టోసార్' శాటిలైట్ ఇది. అంటే సాధారణ కెమెరా (ఆప్టికల్), రాడార్ (సింథటిక్ అపర్చర్ రాడార్) టెక్నాలజీని కలిపి తయారుచేసిన హైబ్రిడ్ శాటిలైట్. భూమిపై మబ్బులు సహా ఎలాంటి వాతావరణం ఉన్నా.. అంతరిక్షం నుంచి హై-రిజల్యూషన్ చిత్రాలు తీయటం దీని ప్రత్యేకత. దీనిని రక్షణ, విపత్తు నిర్వహణ, వ్యవసాయం, మౌలిక సదుపాయాల పర్యవేక్షణకు భారత్ ఉపయోగించనున్నది.

## కర్ణాటకలో ఆర్టీసీ కార్మికుల సమ్మె బాట

ఈ నెల 20 నుంచి నిరవధిక సమ్మె

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారింది. తెలంగాణలో ఆర్టీసీ ఉద్యోగులు ఉద్యమ బాటపట్టగా, తాజాగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న మరో రాష్ట్రం కర్ణాటకలోనూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 20 నుంచి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ(జేఏసీ) పిలుపునిచ్చింది. కార్మిక సంఘాల నాయకులు, రవాణా మంత్రి రామలింగా రెడ్డి మధ్య ఇటీవల జరిగిన చర్చలు విఫలమైన నేపథ్యంలో మే 20 ఉదయం 6 గంటల నుంచి కేఎస్ఆర్టీసీ, బీఎంటీసీ, ఎన్డబ్ల్యూకేఆర్టీసీ, కేకేఆర్టీసీకి చెందిన బస్సులు నిలిచిపోనున్నాయి. కేఎస్ఆర్టీసీ సిబ్బంది, కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు జ్యోతి అనంత సుబ్బారావు శనివారం విలేకరుల సమావేశంలో సమ్మె నిర్ణయాన్ని ప్రకటించారు. 2024 జనవరి నుంచి 25 శాతం జీతం పెంపును తమ సంఘాలు డిమాండు చేసినట్లు ఆయన చెప్పారు. నిర్ణీత కాల వ్యవధిలో వేతన సవరణ అమలు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. అయితే ప్రభుత్వం కేవలం 7 శాతం పెంపును అది కూడా 2025 ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలుచేస్తామని ప్రతిపాదించిందని ఆయన చెప్పారు ఇది తమ కార్మికులకు ఆమోదనీయం కాదని సుబ్బారావు స్పష్టం చేశారు.

# అసాధ్యమైన యుద్ధమా? ఒప్పందమా?

- అమెరికాకు వేరే దారులు లేవన్న ఇరాన్ నాయకత్వం
- పద్నాలుగు పాయింట్లతో కొత్త శాంతి ప్రతిపాదన
- దురుసుగా ప్రవర్తిస్తే మళ్లీ దాడులు: డొనాల్డ్ ట్రంప్



టెహ్రాన్: అమెరికాపై ఇరాన్కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్జీసీ) తన మాటల దాడిని ఉధృతం చేసింది. ఇరాన్ను ఎదుర్కోవడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు చాలా పరిమితమైన, క్లిష్టమైన దారులు ఉన్నాయని ఐఆర్జీసీ హెచ్చరించింది. సాధ్యంకాని ఆపరేషనా లేక ఇరాన్తో ఒక చెడ్డ ఒప్పందమా అన్న దాంట్లో ఒకదాన్ని ట్రంప్ ఎంచుకోవాలని ఐఆర్జీసీ నిఘా విభాగం ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు ఇరానియన్ ప్రభుత్వ టీవీ తెలిపింది. ఈ హెచ్చరిక రెండు దేశాల మధ్య, ముఖ్యంగా ఆ ప్రాంతంలో అమెరికా సైనిక ఒత్తిడి విషయంలో పెరుగుతున్న ఉద్రిక్తతలను ప్రతిబింబిస్తున్నది. ఐఆర్జీసీ ఎక్స్లో పెట్టిన ఒక పోస్టులో ఇవే వ్యాఖ్యలు మరోసారి వెలువడ్డాయి. దీన్ని అర్థం చేసుకోవడానికి ఒకే ఒక మార్గం ఉంది: ట్రంప్ ఒక అసాధ్యమైన సైనిక చర్య లేదా ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్తో ఒక చెడ్డ ఒప్పందం మధ్య ఎంచుకోవాలి. అమెరికాకు నిర్ణయం తీసుకునే అవకాశాలు తగ్గిపోయాయి అని పేర్కొన్నది. అంతేగాక, ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన నావికా దిగ్బంధాన్ని ముగించడానికి ఇరాన్ ఒక గడువు విధించిందని తెలిపింది. అయితే అందుకు కచ్చితమైన కాలపరిమితిని ఐఆర్జీసీ పేర్కొనలేదు. అమెరికా పట్ల చైనా, రష్యా, యూరప్ వైఖరిలో మార్పు వస్తున్నదని, ఇది పెరుగుతున్న అంతర్జాతీయ ఒత్తిడిని సూచిస్తున్నదని కూడా ఐఆర్జీసీ తెలిపింది.

### దిగ్బంధాన్ని ఎత్తేయాలి..

యుద్ధాన్ని ముగించేందుకు 14 పాయింట్లతో ఇరాన్ కొత్త ప్రతిపాదన తెరపైకి తెచ్చింది. పాకిస్థాన్ ద్వారా దీన్ని అమెరికాకు అందజేసింది. లెబనాన్సహా అన్ని విధాలుగా యుద్ధాన్ని ముగించాలని కోరింది. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణ పొడిగింపును తిరస్కరించింది. 30 రోజుల్లోగా యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేలా పరిష్కారాన్ని కోరింది. తమపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, తమపై మళ్లీ దాడి చేయకుండా భద్రతా హామీలు ఇవ్వాలని, హొర్ముజ్ దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, స్తంభింపజేసిన తమ ఆస్తులను విడుదల చేయాలని, యుద్ధం కారణంగా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని ఆ ప్రతిపాదనల్లో కోరింది.

### ఇరాన్కు ట్రంప్ తాజా వార్నింగ్

ఇరాన్ దురుసుగా ప్రవర్తిస్తే సైనిక దాడులను తాము పునఃప్రారంభించవచ్చని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శనివారం హెచ్చరించారు. ఇరాన్ 14 అంశాల శాంతి ప్రతిపాదన సమీక్ష సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ నాయకత్వంపై అనిశ్చిత స్థితి ఉన్నప్పటికీ ఆ దేశంతో చర్చలు పురోగమిస్తున్నాయని ట్రంప్ అన్నారు. దక్షిణ ఫ్లోరిడాలో విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఇరాన్ దురుసుగా ప్రవర్తిస్తే, ఏదైనా చెడు చేస్తే మళ్లీ యుద్ధం ప్రారంభించడానికి తాము సిద్ధమని ఆయన చెప్పారు. ఇరాన్లో మిగిలిన క్షిపణి ఉత్పత్తి సామర్థ్యాలను కూడా నిర్మూలించాలని అమెరికా ఇప్పటికీ కోరుకుంటున్నదని ఆయన అన్నారు. మళ్లీ వారు(ఇరాన్) ఒక ఒప్పందం చేసుకోవాలనుకుంటున్నారు. కానీ వారు పూర్తిగా నాశనమయ్యారు. తమ నాయకుడు ఎవరో వారు తేల్చుకోలేకపోతున్నారు. తమ నాయకుడు ఎవరో వారికి తెలియదు. ఎందుకంటే వారి నాయకుడు ఇప్పుడు లేదు అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గడచిన 47 ఏండ్లలో తన గత చర్యలకు ఇరాన్ ఇంకా తగినంత భారీ మూల్యం చెల్లించాల్సి ఉందని ట్రంప్ చెప్పారు.

# రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా పెంచే పండు ఏదో తెలుసా?





**రక్తంలో తక్కువ ప్లేట్‌లెట్లు ఉండటం చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఇవి రక్తం గడ్డకట్టే సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. రక్తంలో ప్లేట్‌లెట్లు తక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే ప్లేట్‌లెట్లను పెంచడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. డెంగ్యూ బారిన పడిన వారిలో..**

రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా పెంచే పండు ఏదో తెలుసా? ప్లేట్‌లెట్లు.. రక్తం గడ్డకట్టడానికి, రక్తస్రావం ఆపడానికి, గాయాలు వేగంగా మానడానికి సహాయపడతాయి. రక్తంలో తక్కువ ప్లేట్‌లెట్లు ఉండటం చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఇవి రక్తం గడ్డకట్టే సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. రక్తంలో ప్లేట్‌లెట్లు తక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే ప్లేట్‌లెట్లను పెంచడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. డెంగ్యూ బారిన పడిన వారిలో ఈ సమస్య సర్వసాధారణం. డెంగ్యూ రోగుల్లో ప్లేట్‌లెట్లు అకస్మాత్తుగా తగ్గుతాయి. ఇది రోగికి ప్రాణాంతకం కావచ్చు. ఈ సమస్యను మందులతో తాత్కాలికంగా తగ్గించగలిగినప్పటికీ.. దీర్ఘకాలిక శ్రేయస్సు కోసం సరైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఈ సమయంలో కొన్ని ఆహారాలు తీసుకోవాలి. కొందరు ఈ టైంలో బొప్పాయి తినాలని అంటుంటారు. మరికొందరు కివి రక్తంలో ప్లేట్‌లెట్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని అంటుంటారు. కానీ ఏది వాస్తవానికి ప్రభావవంతంగా ఉంటుందో ఇక్కడ తెలుసుకుందాం.. విటమిన్ సి

### కివిజి

ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా రక్త నాళాల బలాన్ని కాపాడుతుంది. కివిలో ఫోలేట్ ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాలు,ప్లేట్‌లెట్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. రక్తం ఏర్పడటంలో ఫోలేట్ పాత్ర చాలా కీలకం. కివిలో పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ప్లేట్‌లెట్లను ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. కివి జీర్ణక్రియకు సహాయపడుతుంది. జీర్ణక్రియ, పోషకాల శోషణకు సహాయపడే ఆక్టినిడిన్ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. తద్వారా రక్త ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుంది. కివి తినడం వల్ల జ్వరం తర్వాత కోలుకోవడానికి సహాయపడే పొటాషియం, ఫైబర్‌ను అందిస్తుంది. ఇందులో నీరు, ఎలక్ట్రోలైట్లు అధికంగా ఉంటాయి. కివి వాపును తగ్గిస్తుంది. ఇది ఎముక మజ్జ బాగా పనిచేయడానికి, ప్లేట్‌లెట్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది.

### బొప్పాయిజి

బొప్పాయిలో విటమిన్ సి కూడా సమృద్ధిగా ఉంటుంది. కానీ కివి కంటే కొంచెం తక్కువ. డెంగ్యూ సమయంలో ప్లేట్‌లెట్లను పెంచడంలో బొప్పాయి ఆకుల రసం ప్రభావవంతంగా ఉంటుంది. బొప్పాయిలో బీటా-కెరోటిన్, ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి వేగంగా కోలుకోవడానికి సహాయపడతాయి. బొప్పాయిలోని పపైన్ ఎంజైమ్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది, తద్వారా శరీరం పోషకాలను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. ప్లేట్‌లెట్లను పెంచుతుంది. బొప్పాయిలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇది నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. మొత్తం కణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. బొప్పాయిలోని కైమోపాపైన్, పపైన్ అనే పదార్థాలు మంటను తగ్గిస్తాయి.



# ఆకులతో ఆరోగ్యం!



**ఆకులతో ఆరోగ్యం! ఆయుర్వేదంలో 'నేరేడు'ది ప్రత్యేక స్థానం. దీని పండ్లు మాత్రమే కాదు.. ఆకులు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అనేక ఔషధ గుణాలతో నిండిన నేరేడు ఆకులు.. వివిధ వ్యాధులను నివారించడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు.**

ఆయుర్వేదంలో 'నేరేడు'ది ప్రత్యేక స్థానం. దీని పండ్లు మాత్రమే కాదు.. ఆకులు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అనేక ఔషధ గుణాలతో నిండిన నేరేడు ఆకులు.. వివిధ వ్యాధులను నివారించడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. నేరేడు ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా మారుతాయి. వీటిలోని ఆయుర్వేద సమ్మేళనాలు.. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. నేరేడు ఆకుల కషాయం తాగితే.. విరేచనాలు ఇట్టే తగ్గిపోతాయి. కాలేయం పనితీరు కూడా మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలూ తగ్గిపోతాయి. నేరేడు ఆకుల్లో యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలం. ఇవి రక్తంలో చక్కెర విడుదలను నియంత్రిస్తాయి. దాంతో, షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అలా.. మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుతాయి. భోజనానికి ముందు.. ఓ టీస్పూన్ నేరేడు ఆకుల రసాన్ని తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. నేరేడు ఆకుల రసంలో కొద్దిగా ధనియాలు వేసి తాగితే.. జ్వరం తగ్గిపోతుంది.




## ఏయే వ్యాధులు ఉన్నవారు ఏయే మిల్లెట్స్‌ను తింటే ఫలితం ఉంటుంది..?

ప్రస్తుతం చాలా మందికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది. అందుకనే ఆరోగ్యంగా ఉండడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం చేయడంతోపాటు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకుంటున్నారు. అందులో భాగంగానే ఒకప్పుడు మన పూర్వీకులు తిన్న చిరు ధాన్యాలను ఇప్పుడు చాలా మంది తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. చిరు ధాన్యాలనే సిరి ధాన్యాలు, మిల్లెట్స్ అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం చాలా మంది వీటిని తింటున్నారు. మిల్లెట్స్‌ను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. అందుకనే చాలా మంది తమ రోజు వారి ఆహారంలో మిల్లెట్స్‌ను భాగం చేసుకుంటున్నారు. మిల్లెట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది అనేక వ్యాధులను తగ్గించేందుకు సహాయం చేస్తుంది. అయితే మిల్లెట్స్‌లో అనేక రకాలు ఉంటాయి. మనకు ఉన్న భిన్న రకాల వ్యాధులను బట్టి భిన్నమైన మిల్లెట్స్‌ను తినాల్సి ఉంటుంది. అప్పుడే ఆశించిన స్థాయిలో ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.



## పాలకూర జ్యూస్‌ను తాగుతున్నారా..? అయితే ఈ జాగ్రత్తలను పాటించాల్సిందే..!

పాలకూర మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. పాలకూరతో చేసే వంటలను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. దీంతో అనేక కూరలు, ఇతర వంటకాలను చేయవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే పాలకూరను తరచూ తినాలని పోషకాహార నిపుణులు కూడా చెబుతుంటారు. పాలకూరలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని పోషకాలకు నెలవుగా అభివర్ణిస్తుంటారు. పాలకూరను రోజూ తినడం కన్నా జ్యూస్ చేసి తాగితే మేలు అని చాలా మంది భావిస్తుంటారు. ఉదయం పరగడుపునే దీని జ్యూస్‌ను తాగుతుంటారు కూడా. అయితే పాలకూర జ్యూస్‌ను రోజూ తాగే వారు కొన్ని జాగ్రత్తలను తప్పక పాటించాలని, లేకపోతే లాభం కలగకపోగా నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.



## కిడ్నీలకు గండాలు దీర్ఘకాలపు మందులు

మానవ శరీర ప్రధాన వ్యవస్థల్లో మూత్రపిండాలు ఒకటి. రక్తాన్ని శుద్ధి చేయడంలో, రక్తపోటును నియంత్రించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో లేకపోతే కిడ్నీలు ప్రమాదంలో పడినట్టే. కాబట్టి, బీపీ, షుగర్ ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, జీవితకాలం మందులు వాడేవారు, పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్‌కు అలవాటుపడిన వారు.. తరచూ మూత్రపిండాల పనితీరును పరీక్షించుకోవాలి. అందులోనూ, ఈ మధ్యకాలంలో కిడ్నీ వ్యాధులు పెరిగిపోతున్నాయి. డయాలసిస్ రోగుల సంఖ్య కూడా అధికం అవుతున్నది. మనదేశంలో 18 శాతానికి పైగా జనాభాకు ఏదో ఒక రకం కిడ్నీ జబ్బులు ఉన్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ కూడా మూత్రపిండ వ్యాధులకు దారితీస్తున్నాయి. అందువల్ల, ఈ తరహా ఔషధాలు అనివార్య మైనప్పుడు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మూత్రపిండ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు.



# రైజర్స్‌కు ఝలక్.. 7 వికెట్ల తేడాతో గెలిచిన కేకేఆర్

## దెబ్బకొట్టిన చక్రవర్తి, నరైన్

### ఐదు వరుస విజయాల తర్వాత ఓడిన హైదరాబాద్



వరుసగా ఐదు విజయాలతో దూసుకెళ్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జైత్రయాత్రకు బ్రేక్ పడింది. భారీస్కోర్లతో చెలరేగుతూ.. ప్లేఆఫ్స్ దిశగా ముందుకెళ్తున్న సన్‌రైజర్స్ సొంతగడ్డపై కోల్‌కతా నైట్ రైడర్స్ మిస్టరీ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి (3/36), సునీల్ నరైన్ (2/31) మ్యాజిక్‌ను ఎదుర్కోలేక చతికిల పడింది. ఉప్పల్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో కేకేఆర్ చేతిలో ఓడిపోయింది. తొలుత సన్‌రైజర్స్ 19 ఓవర్లలో165 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (28 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 61), ఇషాన్ కిషన్ (29 బంతుల్లో 4ఫోర్లు, 2 సిక్సర్లతో42)రాణించినా..మిగతా బ్యాటర్లు నిరాశపరిచారు. కార్తీక్ త్యాగి (2/30) రెండు వికెట్లు పడగొట్టాడు. తర్వాత కోల్‌కతా 18.2 ఓవర్లలోనే 169/3 స్కోరు చేసి గెలిచింది. యువ బ్యాటర్ అంగ్‌క్రిష్ రఘువంశీ (47 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 59), కెప్టెన్ అజింక్యా రహానే (36 బంతుల్లో 4ఫోర్లు, 1 సిక్స్‌తో 43) సత్తాచాటారు. కోల్‌కతాకు ఇది మూడో విజయం. వరుణ్ చక్రవర్తికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బుధవారం ఉప్పల్‌లోనే జరిగే తర్వాతి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ తలపడనుంది.

### దెబ్బకొట్టిన మిస్టరీ స్పిన్నర్లు

టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ తొలి పది ఓవర్లలో దూకుడుగానే ఆడినా.. రెండో భాగంలో వరుస వికెట్లు కోల్పోయి తక్కువ స్కోరుకే పరిమితమైంది. మొదట ఓపెనర్లు అభిషేక్ శర్మ (15), ట్రావిస్ హెడ్ తొలి వికెట్‌కు 44 రన్స్ జోడించి మంచి ఆరంభం ఇచ్చారు. తొలి ఓవర్లోనే స్పిన్నర్ నరైన్‌కు అభి సిక్స్‌తో స్వాగతం పలకగా.. రెండో ఓవర్లో నాలుగు ఫోర్లు కొట్టిన హెడ్.. నరైన్ బౌలింగ్‌లో 6,4 రాబట్టాడు. కార్తీక్ త్యాగి వేసిన నాలుగో ఓవర్లో గ్రీన్‌కు సింపుల్ క్యాచ్ ఇచ్చి అభి ఔటైనా.. వన్‌డౌన్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌తో కలిసి హెడ్ దూకుడు కొనసాగించాడు. గ్రీన్ బౌలింగ్‌లో హెడ్ హ్యాట్రిక్ ఫోర్లు కొడితే.. కార్తీక్ ఓవర్లో ఇషాన్ 6,4 బాదడంతో పవర్‌ప్లేలోనే సన్‌రైజర్స్ 77/1తో నిలిచింది. 22 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్న హెడ్ చక్రవర్తి వేసిన తొమ్మిదో ఓవర్లో 4,4,6తో మరింత వేగం పెంచాడు. కానీ, తెలివైన బంతితో అతడిని ఔట్ చేసిన చక్రవర్తి రెండో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యాన్ని ముగించాడు. ఇక్కడి నుంచి కేకేఆర్ బౌలర్లు జోరు పెంచి వరుస వికెట్లతో రైజర్స్ స్పీడుకు బ్రేకులు వేశారు. సూపర్ ఫామ్‌లో ఉన్న క్లాసెన్(11) గ్రీన్ బౌలింగ్‌లో పావెల్ పట్టిన అద్భుత క్యాచ్‌కు పెవిలియన్ చేరాడు. తన వరుస ఓవర్లలో రవిచంద్రన్ స్మరణ్ (4),అనికేత్ వర్మ (6)ను చక్రవర్తి పెవిలియన్ చేర్చడంతో రైజర్స్ 135/5తో డీలా పడింది. ఈ దశలో మళ్లీ బౌలింగ్‌కు వచ్చిన నరైన్ 16వ ఓవర్లో సాలిల్ అరోరా (2), ఇషాన్ ఇద్దరినీ బౌల్డ్ చేసి ఆతిథ్య జట్టును మరింత దెబ్బకొట్టాడు. కెప్టెన్ కమిన్స్ (10), శివంగ్‌కుమార్ (1)నిరాశపరచగా.. హర్షల్ పటేల్ (6)ను త్యాగి ఆఖరి వికెట్‌గా ఔట్ చేయడంతో సన్‌రైజర్స్ ఆలౌటైంది.

### గెలిపించిన రఘు,రహానె

సాధారణ లక్ష్యాన్ని కేకేఆర్ పెద్దగా కష్టపడకుండానే ఛేదించింది. కెప్టెన్ రహానె ఇన్నింగ్స్ తొలి బంతినే బౌండరీకి చేర్చి వేగంగా ఆడాడు.. మరో ఓపెనర్ ఫిన్ అలెన్ (29 ఉన్నది కొద్దిసేపే అయినా తన మార్కు హిట్టింగ్‌తో అలరించాడు. కమిన్స్ వేసిన నాలుగో ఓవర్లో ఖతర్నాక్ షాట్లతో 6, 6,4,4 కొట్టిన అతను ఆఖరి బాల్‌కు క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చాడు. వన్‌డౌన్‌లో వచ్చిన అంగ్‌క్రిష్ రఘువంశీ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. ఈషాన్ మలింగ వేసిన ఆరో ఓవర్లో రెండు సిక్సర్లు కొట్టి పవర్‌ప్లేను 71/1తో ముగించాడు. ఫీల్డింగ్ విస్తరించిన తర్వాత సన్‌రైజర్స్ బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేసినా..రహానే, రఘు క్రమం తప్పకుండా బౌండరీలు కొడుతూ లక్ష్యాన్ని కరిగించారు. ఈ క్రమంలో రఘువంశీ 39 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నాడు. మరో ఎండ్‌లో హాఫ్ సెంచరీకి చేరువైన రహానేను 15వ ఓవర్లో సాకిబ్ హుస్సేన్ ఔట్ చేయడంతో రెండో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్య ముగిసింది. విజయం ముంగిట రఘు కూడా పెవిలియన్ చేరినా.. మలింగ బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు కొట్టిన రింకూ సింగ్ (22 నాటౌట్) మ్యాచ్ ముగించాడు. 200 కేకేఆర్ స్పిన్నర్ సునీల్ నరైన్ ఐపీఎల్‌లో200 వికెట్ల మైలురాయిని అధిగమించాడు. ఈ ఘనత సాధించిన మూడో బౌలర్‌గా భువనేశ్వర్, యుజ్వేంద్ర చహల్ సరసన చేరాడు.

**1 ఈ సీజన్‌లో 10 మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ ఆలౌట్ అవ్వడం ఇదే తొలిసారి.**

**సంక్షిప్త స్కోర్లు**

**హైదరాబాద్: 19 ఓవర్లలో 165 ఆలౌట్ (హెడ్ 61, ఇషాన్ 42, చక్రవర్తి 3/36, నరైన్ 2/31); కోల్‌కతా: 18.2 ఓవర్లలో 169/3 (రఘువంశీ 59, రహానే 43, సాకిబ్ 1/17)**



## టైటాన్స్ హ్యాట్రిక్.. 4 వికెటతో పంజాబ్‌పై గెలుపు

### రాణించిన హోల్డర్, సుదర్శన్, సుందర్

ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మెప్పించి టేబుల్ టాపర్ పంజాబ్ కింగ్స్‌కు చెక్ పెట్టిన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్–19లో మరో హ్యాట్రిక్ సాధించింది. శనివారం రాత్రి సొంతగడ్డపై జరిగిన మ్యాచ్‌లో జీటీ 4వికెట్ల తేడాతో పంజాబ్‌పై గెలిచి ఓవరాల్‌గా ఆరో విజయం సొంతం చేసుకుంది. తొలుత కింగ్స్ 20 ఓవర్లలో 163/9 స్కోరు చేసింది. టాప్–5 బ్యాటర్లు విఫలమవడంతో ఓ దశలో 47/5తో నిలిచిన జట్టును సూర్యాంశ్ షెడ్గే (39 బంతుల్లో 3ఫోర్లు, 5 సిక్సర్లతో 57), మార్కస్ స్టోయినిస్ (31 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో40) ఆదుకున్నారు. జేసన్ హోల్డర్ (4/24), కగిసో రబాడ (2/22) మహ్మద్ సిరాజ్ (2/28) సత్తా చాటారు. అనంతరం ఓపెనర్ సాయి సుదర్శన్ (41 బంతుల్లో 5 ఫోర్లు, 1సిక్స్‌తో 57), వాషింగ్టన్ సుందర్ ( 23 బంతుల్లో 5ఫోర్లు, 1సిక్స్‌తో 40 నాటౌట్) మెరుపులతో జీటీ 19.5 ఓవర్లలో 167/6 స్కోరు చేసి గెలిచింది.

### ఆదుకున్న షెడ్గే, స్టోయినిస్

భారీ టార్గెట్లను అలవోకగా ఛేదిస్తున్న పంజాబ్‌ను ఈ మ్యాచ్‌లో టైటాన్స్ బౌలర్లు వణికించారు. సిరాజ్ తొలి ఓవర్లోనే ఓపెనర్ ప్రియాంశ్ (2), కనోలి (0)ని పెవిలియన్ చేర్చి ప్రాకిచ్చాడు. రబాడ కూడా పదునైన బంతులు వేయడంతో పవర్‌ప్లేలో పంజాబ్ ఇబ్బంది పడింది. ఆరో ఓవర్లో 152 కి.మీ బంతితో ప్రభ్‌సిమ్రన్ (15)ను ఔట్ చేసిన రబడా పవర్ ప్లేలో ప్రత్యర్థిని 35/3తో నిలిచింది. ఫీల్డింగ్ మారిన తర్వాత హోల్డర్ హవామొదలైంది. వరుస ఓవర్లలో వాధెరా (0), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (19) పని పట్టడంతో 50 పరుగులు చేరేలోపే పంజాబ్ సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో సూర్యాంశ్, స్టోయినిస్ ఆరో వికెట్‌కు 79 పరుగులు జోడించి జట్టును ఆదుకున్నారు. క్రమం తప్పకుండా బౌండరీలు కొడుతూ స్కోరుబోర్డును ముందుకు తీసుకెళ్లారు. అర్షద్ ఖాన్ వేసిన 13వ ఓవర్లో మార్కస్ తొలి సిక్స్ రాబట్టగా..మానవ్ సుతార్ వేసిన తర్వాతి ఓవర్లో సూర్యాంశ్ 6,6,4,4,6తో స్టేడియాన్ని హోరెత్తించాడు. అదే జోరుతో తను లీగ్‌లో తొలి అర్ధ శతకం పూర్తి చేసుకొని రబాడ బౌలింగ్‌లో ఔటయ్యాడు. మరోఎండ్‌లో భారీ షాట్లు కొడుతున్న మార్కస్‌ను హోల్డర్ పెవిలియన్ చేర్చగా.. చివరి ఓవర్లో మార్కో యాన్సెన్ (20) 6,4 కొట్టి పంజాబ్ స్కోరు 160 మార్కు దాటించాడు.

### సుదర్శన్ జోరు

లక్ష్య ఛేదనలో రెండో ఓవర్లోనే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (5)ను అర్ష్‌దీప్ ఔట్ చేసినా మరో ఓపెనర్ సాయి సుదర్శన్ జట్టును ముందుకు తీసుకెళ్లాడు. పవర్‌ప్లేలో అతనికి బట్లర్ (26) మంచి సహకారం అందించాడు. ఈ ఇద్దరూ ధాటిగా ఆడటంతో పవర్‌ప్లేలో జీటీ 58/1 స్కోరు చేసింది. ఆ తర్వాత బట్లర్‌ను ఔట్ చేసిన వైశాక్, నిశాంత్ సంధు (15)ను పెవిలియిన్ చేర్చిన స్టోయినిస్‌తో పాటు యాన్సెన్, అర్ష్‌దీప్ పొదుపుగా బౌలింగ్ చేయడంతో టైటాన్స్ రన్‌రేట్ మందగించింది. ఓదశలో 28 బంతుల్లో ఒక్క బౌండరీ కూడా రాలేదు. కానీ, సుందర్‌తో కలిసి సుదర్శన్ స్ట్రయిక్ రొటేట్ చేశాడు. చహల్ వేసిన 14వ ఓవర్లో రెండు ఫోర్లతో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. అయితే, సుదర్శన్‌తో పాటు తెవాటియా (2), హోల్డర్ (5) ఔటవడంతో చివర్లో ఉత్కంఠ రేగింది.



## ఆ బ్యాగ్‌లో ఏముంది?

ఓ బ్యాగ్ చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ది రెడ్ బ్యాగ్'. కబీర్‌సింగ్, ప్రసాద్ బెహరా, రాధ్య, మోనిక ప్రధాన పాత్రధారులు. రవికుమార్ సీరపు దర్శకుడు. హరికృష్ణ సోమిశెట్టి నిర్మాత. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి. తాజాగా థాయ్‌లాండ్‌లో కీలక సన్నివేశాలను, పాటను షూట్ చేశారు. థాయిలాండ్‌లో చిత్రీకరించిన సీన్స్ సినిమాకే హైలెట్‌గా నిలుస్తాయి. కబీర్‌సింగ్ ఇందులో డిఫరెంట్ పాత్రలో కనిపిస్తారు. అతి త్వరలో ఈ సినిమా టీజర్‌ని, త్వరలోనే సినిమాను విడుదల చేయనున్నారు. స్నేహాసింగ్, ఆకాంక్ష, ఈషాన్ శంకర్, అవినాష్ బదల్, భార్గవి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రచన: విక్రమ్ రాజా, కెమెరా: ప్రియేష్ గురుసామి, సంగీతం: శేఖర్ మోపరి.

## మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్

త్రిగుణ్, పాయల్ రాధాకృష్ణ , అనీష్ కురువిల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్'. మధుదీప్ చెలికాని దర్శకుడు. అరవింద్ మాండ్యం నిర్మాత. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈనెల 15న విడుదల కానున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆదివారం మేకర్స్ ఓ ప్రకటన విడుదల చేశారు. శ్రీవెంకటసాయి ఫిల్మ్స్ పతాకంపై ముత్యాల రామదాస్ ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. భవిష్యత్తులో వర్క్ ఫ్రమ్ హోమ్ ఎలా ఉండబోతోందో తెలిపే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందుతున్నదని, ఇందులో ప్రేమకథ కూడా ఉంటుందని, నిజాయితీ గల అబ్బాయి, అమ్మాయి ప్రేమించుకుంటే, ఆ ప్రయాణం ఎంత వినోదాత్మకంగా ఉంటుందో ఈ సినిమాలో చూస్తారని, సమ్మర్‌లో సంపూర్ణంగా వినోదాన్ని పంచే సినిమా ఇదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: రవికుమార్.వి, సంగీతం: ప్రకాశ్ చెరుకూరి, అరుణ్ చిలువేరు, సమర్పణ: సీహెచ్‌వీఎస్ఎన్ బాబ్జీ, నిర్మాణం: లోటస్ క్రియేషన్స్.



## గ్లామర్ పాత్రలకు బ్రేక్ .. శ్రీలీల కెరీర్‌లో కొత్త మలుపు



గ్లామర్ పాత్రలకు బ్రేక్ .. శ్రీలీల కెరీర్‌లో కొత్త మలుపు ూతీవవశ్రీవవశ్రీు । టాలీవుడ్‌లో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల ఇప్పుడు తన కెరీర్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. 'పెళ్లిసందడి' సినిమాతో అలరించిన ఆమె, అద్భుతమైన డాన్స్, ఆకట్టుకునే నటనతో యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. వరుసగా స్టార్ హీరోల సరసన నటిస్తూ కెరీర్ గ్రాఫ్‌ను వేగంగా పెంచుకున్నప్పటికీ, ఇటీవల ఆమె నటించిన కొన్ని భారీ సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాయి. టాలీవుడ్‌లో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల ఇప్పుడు తన కెరీర్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. 'పెళ్లిసందడి' సినిమాతో అలరించిన ఆమె, అద్భుతమైన డాన్స్, ఆకట్టుకునే నటనతో యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. వరుసగా స్టార్ హీరోల సరసన నటిస్తూ కెరీర్ గ్రాఫ్‌ను వేగంగా పెంచుకున్నప్పటికీ, ఇటీవల ఆమె నటించిన కొన్ని భారీ సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాయి. ఈ నేపథ్యంలో శ్రీలీల తన రూట్‌ను మార్చుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు గ్లామర్, కమర్షియల్ పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన ఆమె, ఇకపై బలమైన కథాంశం ఉన్న సినిమాలపై దృష్టి పెట్టాలని భావిస్తోంది. ముఖ్యంగా కుటుంబ కథా చిత్రాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో నటించాలని తన కోరికను వెల్లడించింది. ఇక ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ కోలీవుడ్‌పైనా ఫోకస్ పెంచింది. ఇప్పటికే 'పరాశక్తి' అనే తమిళ చిత్రంతో అక్కడి ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, ఇప్పుడు ధనుష్ సరసన ఆయన 55వ చిత్రంలో నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే బాలీవుడ్‌లో కూడా ఓ సినిమాతో బిజీగా ఉంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020